
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 07, అక్టోబర్ 2025 | 16 పేజీలు








# కుల సమీకరణలే.. కీలకం

## హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ


భువనగిరి, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల వేళ లో కుల సమీకరణాలు మరోసారి ప్రధాన అజెండాగా మారాయి. ప్రతి పార్టీ లోనూ అభ్య ర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలే తుది నిర్ణయంగా మారడంతో రాజకీయ కసరత్తులు వేగం పందుకున్నాయి. జిల్లాలోని ప్రతి మం డలం, ప్రతి జెడ్పీటీసీ స్థానంలో ఏ కులానికి అవకాశ మివ్వాలనే లెక్కలు పార్టీ నేతల తల బొప్పిగా మారాయి. ప్రతి పార్టీ జిల్లా నాయ కత్వం కీలక సమావేశాలు నిర్వహిస్తూ, స్థానిక సమీకరణా లను బేరీజు వేస్తోంది. మద్దతు కులాల ఓటు శాతం, బలహీన వర్గాల సమీకరణం, స్థానికం గా ఉన్న అసంతృప్త వర్గాల మద్దతు పొందడంపై చర్చలు కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే కార్యకర్తలతో సమీక్షలు ప్రారంభించి, తగిన అభ్యర్థులను తుది దశలో ఎంపిక చేయడానికి కసరత్తు ముమ్మరం చేశాయి.



2వ పేజీలో..

- అభ్యర్థుల వడపోతల్లో నిమగ్నమైన నేతలు
- ముఖ్య కార్యకర్తల సమావేశాలతో సమీక్షలు
- స్థానికంలో.. సందిగ్ధత
- మూడు రోజుల్లో వెలువడనున్న ఎన్నికల నోటిఫికేషన్
- నిర్వాణ ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- నేటి సుప్రీంకోర్టు తీర్పు పైననే ఆశలు
- ఆశావాహుల్లో టెన్షన్ ..టెన్షన్

జిల్లాలోని కొన్నిచోట్ల గ్రామ పంచాయతీ స్థాయిలో గల కుల సమతుల్యత, అభ్యర్థుల సామాజిక నేపథ్యం, గత ఎన్నికల ఫలితాల విశ్లేషణ ఆధారంగా పార్టీలు అంతర్గత సర్వేలు నిర్వహిస్తున్నాయి. పార్టీ ప్రధాన నేతలు ప్రతి



# పంట దిగుబడిపై.. దిగాలు

- ఆందోళనలో పత్తి రైతు
- ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు
- సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లులు
- పెట్టిన పెట్టుబడి పూడి పరిస్థితి లేదంటున్న రైతులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7.65 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆరుగాలం కష్టించి పత్తి సాగు చేయగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. తీవ్ర వర్షాలు, వాతావరణం లో మార్పు, పత్తికి తెగుళ్ల సోకటం తదితర కారణాలు ప్రతి సంవత్సరం రైతులను వెంటాడుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఆశించిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్లో సకాలంలో


2 లో..

# జడ్పీటీసీ ఆశావహుల జాబితా సిద్ధం!

- హుజూర్నగర్ నియోజకవర్గంలో 23 మంది ఆశావహులతో జాబితా
- ఆశావాహులు అధికంగా ఉన్నచోట గందరగోళం
- సమన్వయ కమిటీల తీరుపై కొంతమంది నాయకుల ఆగ్రహం
- ఆశావహుల ఎంపిక సమన్వయ కమిటీలకు తలనొప్పిగా మారిన వైనం

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త

స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం కావడంతో ఆశావహులంతా స్థానిక ఎన్నికల రణరంగంలో పోటీకి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతి మండలంలో ముఖ్యమైన పదవులైన జడ్పీటిసి, ఎంపీపీ లకు ప్రతి మండలంలో ముగ్గురు ఆశావహుల పేర్లను పంపాలని ఆదేశించారు. ప్రతి మండలంలో సమన్వయ కమిటీలను వేసి ఆ కమిటీల ద్వారా జెడ్పిటిసి కి ముగ్గురు చొప్పున, కొన్ని మండలాల్లో ఐదుగురు వరకు ఆశావహుల పేర్లను ఎంపిక చేసి సంబంధిత జాబితాను అధిష్టానానికి



2 లో..

# కుల సమీకరణాలే కీలకం

**(మొదటి పేజీ తరువాయి..)**

మండలానికి ప్రత్యేక ప్రతినిధులను పంపించి గ్రౌండ్ రిపోర్ట్ సేకరిస్తున్నారు.

ఇక సుప్రీంకోర్టు విచారణ తీర్పు పైనే ఆశావాహుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి .రిజర్వేషన్ల వ్యవహారంపై కోర్టు స్పష్టత ఇవ్వకపోతే నోటిఫికేషన్ ఆలస్యమయ్యే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. అయితే అధికార వర్గాలు మాత్రం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే మరో మూడు రోజుల్లోనే విడుదలయ్యే అవకాశం ఉందని చెబుతున్నాయి.

జిల్లా ఎన్నికల నిర్వాణ అధికారులు బిజీగా మారారు. నిర్వాహక ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకాలు వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో ఏ లోపం లేకుండా జిల్లా యంత్రాంగం కసరత్తులు మొదలుపెట్టింది.

అయితే, ఆశావాహుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. రిజర్వేషన్ల మార్పులు, పార్టీ అంతర్గత సమీకరణాలు, స్థానికంగా వర్గ పోటీలు ,ఇవన్నీ అభ్యర్థుల్లో అనిశ్చితి సృష్టిస్తున్నాయి. పార్టీలు ఈసారి డబ్బు, కులం కాకుండా పట్టుదలగా పనిచేసే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామంటున్నప్పటికీ, వాస్తవానికి సమీకరణాలు, ప్రభావ వర్గాల ఒత్తిడి అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

జిల్లా రాజకీయాల్లో ఇప్పటికే "ఎవరు టికెట్ పొందుతారు?" అన్న చర్చ వేడెక్కగా, గ్రామాల్లో మాత్రం మౌన ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. సర్వసాధారణంగా జరగబోయే ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వపరంగా, రాజకీయపరంగా కూడా కీలక పరీక్షగా మారనున్నాయి.

# పంట దిగుబడిపై దిగాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వర్షాలు కురవక ఆలస్యంగా విత్తనాలు నాటారు. ఆ తర్వాత అధిక వర్షాలు కురవడంతో నేలలోని అధిక తేమకు ఎర్రబారి పూత, కాంతి నేలరాలింది. పత్తి కాయలు నలుపు రంగులోకి మారుతుండడంతో పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెగుళ్లు కూడా పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేశాయి. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేయటంతో పెట్టుబడి కూడా పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7.65 లక్షల ఎకరాల్లో ఈ వానాకాలం పత్తి సాగు చేశారు. ఎక్కువగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పత్తి సాగు చేశారు. ఎకరానికి 35వేల రూపాయల నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఎకరానికి ఏడు నుంచి 10 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని భావించారు. కానీ పరిస్థితుల నేపథ్యంలో మూడు నుంచి ఐదు క్వింటాళ్లు మాత్రమే పత్తి వచ్చేలా ఉందని ఆందోళన చెందుతున్నారు. మద్దతు ధర పత్తి క్వింటాకు రూ.8,110 ఉన్నప్పటికీ మిగలడం కష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గటమే కారణం అంటున్నారు. పత్తి పంట సాగుకు పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. పరిస్థితులన్నీ అనుకూలిస్తే ఆశించిన దిగుబడి వస్తే రైతులు లాభపడతారు. కానీ ప్రతి ఏటా ఏదో ఒక సమస్యతో దిగుబడి తగ్గి నష్టపోతూ వస్తున్నారు. ఈనెల ఒకటి నుంచి పత్తి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటికీ పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంబన కొనసాగుతుంది. పత్తి కొనుగోళ్ల విషయంలో ఈ సంవత్సరము కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని సిసిఐ నిబంధనలు విధించింది. ఈ నిబంధనలను జన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తున్నాయి. పత్తి కొనుగోలు చేసేందుకు గాను టెండర్లలో పాల్గొనడం లేదు. దీంతో ప్రతిష్టంభన నెలకొంది. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను నేటి వరకు ప్రారంభించలేదు. ఈ క్రమంలో పత్తి రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వము పత్తి మద్దతు ధర రూ.8,110 ప్రకటించగా మధ్య దళారీలు 6 నుంచి 7000 వరకు కొనుగోలు చేసుకుంటున్నారు. దీం తో పత్తి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలంటే జిన్నింగ్ చేసేందుకు బిల్లులు ముందుకు రావాలి. ఇప్పటికీ రెండు సార్లు టెండర్లు పిలిచినా మిల్లర్లు టెండర్లలో పాల్గొనలేదు. రాష్ట్రంలో 354 జెన్నింగ్ మిల్లులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కానీ సీసీఐ నిబంధనలను జిన్నిగ్ మిల్లులు పాటించడం లేదని తెలుస్తుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు పత్తి కొనుగోళ్ల మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. ఈసారి మాత్రం కొనుగోలు రైతులకే వదిలేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా మాత్రమే పత్తి అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు రైతులకు కల్పించారు. పత్తి రైతులు తమ సొంత జిల్లాలతో పాటు పక్క జిల్లాలలో కూడా పత్తి అమ్మవచ్చు. యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడే ఏ మిల్లు లో విక్రయించాలో ముందుగానే నిర్ణయి స్తారు. నూతన ప్రక్రియను మిల్లులు వ్యతిరేకిస్తూ వస్తు న్నాయి. పత్తి జిన్నింగ్ చేసే మిల్లులను నాణ్య తను బట్టి ఎల్ 1, ఎల్2 గా సిసిఐ విభజి ంచింది. ముందుగా ఎల్ 1 మిల్లులకు పత్తిని పం పుతారు. కోటా పూర్తి అయిన తర్వాత ఎల్ 2 మిల్లులకు పంపుతారు. ఈ విధానాన్ని కూడా మిల్లులు వ్యతిరేకిస్తు న్నాయి. జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తుండడంతో యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టింది. చర్చలు సఫలం కాగా నే ఈనెల రెండో వారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకు ంటుంది. కొనుగోలు ఆలస్యం చేస్తే రైతులు దళా రీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పెట్టుబడి తగ్గుతుందని ఆందోళన చెం దుతున్న రైతులు కొనుగోలు కేంద్రాలను సకా లంలో ప్రారంభించక పోతే మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతారు. ఈ విష యంలో ప్రభుత్వం చొరవ చూపి పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# జడ్పిటిసి ఆశావాహుల జాబితా సిద్ధం....!

**(మొదటి పేజీ తరువాయి..)**

పంపినట్లు సమాచారం. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో సమన్వయ కమిటీలు అధిష్టానం ఆదేశాల మేరకు ఆశావహుల జాబితాను సిద్ధం చేసి పంపించినట్లు తెలిసింది. మండలాల్లో సమన్వయ కమిటీలు సమావేశాలను ఏర్పాటు చేసి ముఖ్యమైన నాయకులతో మొదట చర్చించి వారి అభిప్రాయాలను సేకరణ అనంతరం సమన్వయ కమిటీ సభ్యులు మాత్రమే సమావేశంలో పాల్గొని జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. నియోజకవర్గంలోని చింతలపాలెం, మేళ్లచెరువు, మఠంపల్లి, హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లో పార్టీ నియమించిన సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జెడ్పిటిసి కి ముగ్గురు అభ్యర్థుల పేర్లతో జాబితాను సిద్ధం చేసి రాష్ట్ర పార్టీకి పంపించినట్లు తెలిసింది. గరిడేపల్లి మండలంలో కొంతమంది ఆశావాహులు తమ పేర్లను జెడ్పిటిసి కి సూచించక పోవడం పట్ల సమన్వయ కమిటీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పేర్లు ఇచ్చినప్పటికీ ముగ్గురిని ఎంపిక చేసే తుది జాబితాలో ఎందుకు పంపలేదని సమన్వయ కమిటీ సభ్యులతో గరిడేపల్లి మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెం కు చెందిన నాయకులు కొంతమంది వివాదానికి దిగారు. సమన్వయ కమిటీ సభ్యుల తీరు సరైంది కాదని ఏ అర్హతలు చూసి మమ్మల్ని కాదని ఇతర వ్యక్తులను జడ్పిటిసి అభ్యర్థులుగా ఎంపిక చేశారు అంటూ సమన్వయ కమిటీ సభ్యులను నిలదీశారు. మిగిలిన ఆరు మండలాల్లో ఎలాంటి వివాదం లేకుండానే ఆశావహుల జాబితా సిద్ధమైనట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, బీసీ రిజర్వేషన్ల కారణంగా బీసీలకు ఎక్కువగా అవకాశం రావడంతో ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. నియోజకవర్గంలో హుజూర్నగర్ మండలంలో ఇద్దరు, చింతలపాలెం మండలంలో ఇద్దరి పేర్లు మాత్రమే జాబితాలో చోటుచేసుకున్నాయి. గరిడేపల్లి మండలంలో అత్యధికంగా 5 గురు ఆశావాహుల పేర్లను జాబితాలో చేర్చారు. పాలకవీడు మండలంలో నలుగురు అభ్యర్థుల పేర్లను జాబితాలో అవకాశం కల్పించారు. మిగిలిన మండలాలైన మేళ్లచెరువు నేరేడుచర్ల మఠంపల్లి మండలాల్లో ముగ్గురు ఆశావాహుల చొప్పున జాబితాలో చోటు కల్పించారు. ప్రస్తుతం జడ్పిటిసి కోసమే ఆశావహుల జాబితా సిద్ధం చేయగా, ఎంపీపీ పదవిని ఆశించే ఆశావాహుల పేర్లను సిద్ధం చేయాల్సి ఉంది. జెడ్పిటిసి కోసం తయారుచేసిన జాబితాను అధిష్టానానికి పంపగా, మరోసారి సమన్వయ కమిటీలు సమావేశమై ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచి పదవులకు పోటీ చేయాలనుకున్న ఆశావాహుల జాబితాను సిద్ధం చేయనున్నారు. ఎంపీపీ పదవికి ఆశావాహులు తక్కువగా ఉన్నప్పటికీ, గ్రామపంచాయతీ సర్పంచుల పదవి కోసం ఆశావాహుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య నాయకులు పేర్కొన్నా రు. జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ పదవులకై ఆశావాహుల జాబితా సిద్ధం చేయడం కాస్త సులభమైనప్పటికీ, సర్పంచి పదవికి ఎంపిక చేసే సమయంలో వివాదాలు తలెత్తే అవకాశం ఉందని, సర్పంచి పదవికై ఆశావాహుల జాబితాను సిద్ధం చేయటం సమన్వయ కమిటీలకు తలనొప్పిగా మారే పరిస్థితి ఉందని పార్టీ ముఖ్య నాయకులు చర్చించుకుంటున్నారు. జెడ్పిటిసి కి సమన్వయ కమిటీలు తయారుచేసిన జాబితాలో చోటు చేసుకున్న ఆశావాహులు వీరే. చింతలపాలెం మండలం నుంచి కన్నా హనుమంతరావు, షేక్ పప్పు జానీ, హుజూర్నగర్ మండలం లో జయరాజు, జ్ఞానేశ్వర్ రావు, గరిడేపల్లి లో గుండు రామాంజనేయులు గౌడ్, బాల్ దూరి సందీప్, పెండెం శ్రీనివాస్ గౌడ్, కటకం రమేష్, జుట్టుకొండ సత్యనారాయణ, పాలకవీడు మండలంలో గోపాల్ నాయక్, జితేందర్రెడ్డి, చప్పిడి నాగిరెడ్డి, నారపరాజు సుబ్బారావు, మఠంపల్లిలో మంజు నాయక్, మంజు నాయక్, గుండ్ల బ్రహ్మ రెడ్డి, నేరేడుచర్లలో కోన కవిత, బుడిగే దుర్గ, మోదాల నాగమణి, మేళ్లచెరువులో శెట్టి రామచంద్రరావు, భూస అప్పారావు, కొట్టె సైదేశ్వర రావు పేర్లతో కూడిన ఆశావాహుల జాబితాను అధిష్టానానికి సంబంధిత మండలాలలోని సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో పంపించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రెండు రోజుల్లో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచుల పదవులకు పోటీ చేసే ఆశావాహుల జాబితాను కూడా సిద్ధం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఒకరు వివరించారు.



# జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష

## సూచనలు చేసిన జెడ్పి సీఈఓ, డీపీవోలు

**కొత్తగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , డీపీఓ రాంబాబు లు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు, వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ... అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. డీపీఓ రాంబాబు మాట్లాడుతూ... అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం ఎల్ ) గౌరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అభినందన

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :**



దసరా ఉత్సవాల సందర్భంగా దమ్మపేట మండలం రా సూరిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం, పశ్చిమగోదావరి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించింది. ఈ పోటీలలో పార్కుల గండి యూత్ మూడో స్థానం సాధించింది. ఈ సందర్భంగా క్రీడాకారులను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు,మాజీ సర్పంచ్ కొరస సాగర్, పంచాయితీ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచే ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతి పోటీలోనూ గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న నాయకుల అరెస్టు

### అప్రజాస్వామికం జల్లెల పెంటయ్య

**రామన్నపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త** రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కునే పద్ధతి సరైంది కాదని భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులను, రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని హెచ్.ఎండి.ఏ కార్యాలయం ముందు సిపిఎం ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా రాత్రికి రాత్రి సిపిఎం నాయకులను, రైతులను పోలీసులు చేసిన అక్రమ అరెస్టు నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్లో కార్యకర్తలతో తో సిపిఎం కార్యకర్తలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్డులో గతంలో చేసిన అలైన్మెంట్ కు విరుద్ధంగా నూతనంగా చేయడంతో అనేకమంది పేద రైతుల భూములు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దివిస్ లాంటి కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు తలొగ్గి అమాయక రైతుల భూములు బలి చేయవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,



రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, మేడి గణేష, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, కునూరు మల్లేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యం,గుణగంటి మల్లేశం, నాగటి లక్ష్మణ్, తాడూరి కృష్ణ, గుండాల బిక్షం, గుండాల నరేష్, కొమ్ము నాగరాజు, కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సీతారాంపురం పర్యాసపల్లి కాలవ కట్ట గుట్ట పరిధిలో అనుమానదస్పద మృతి

జాజిరెడ్డిగూడం అక్టోబర్ 06(ప్రభాత వార్త )





జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని ఎసరెస్పీ కాలువ గట్టు పరిధిలోని ఒక చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. అక్కడ వున్న రైతులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి శవాన్ని తరలించడం జరిగింది. ఈ సమీపంలో ఉన్న వ్యవసదారులు భైరబోయిన మహారాజ్ ముదిరాజ్, వేల్పుల రమేష్ ముదిరాజ్, వాకిటి నాగరాజు ముదిరాజ్, మధు, పోలీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు వివరాలు తర్వాత వెల్లాడిస్తామన్నారు. ప్రాథమికగా తిరుమలగిరి నివాసంలో వుండే రోజువారీ పూసల అమ్ముకొనే వ్యాపారి అని విశ్వాసనియ సమాచారంగా తెలిసింది.

## స్థానికంలో గులాబీ జెండా ఎగరేయాలి

**: ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేసి కార్యకర్తల సత్తా చాటాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేసి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, కాలే మల్లేష్, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేష్ గౌడ్, యాస రంగారెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నాయిని నరసింహా రెడ్డి, కోల సత్తయ్య, మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్, జిల్లా రైతుబంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి అజీముద్దీన్, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, గజ్జెల్లి మహేష్, కిషన్ రెడ్డి, వంశీ, మణి కుమార్, సురేందర్ రెడ్డి, సురేష్ చారి, యాస మహేందర్ రెడ్డి, హైమద్, పంజాల రాజు, గడ్డం సతీష్, మద నరేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన కల్పించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్౦6,ప్రభాత వార్త:** వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్క పౌరునికి ఓటు పై అవగాహన కల్పించి ఓటు వేసే విధంగా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎన్నికలలో పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నిక అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, ఓటర్లకు ఓటుపై పూర్తి అవగాహన కల్పించి ఓటు వేసే విధంగా చూడాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, మండల ప్రత్యేక అధికారి రమణి, ఎంఈఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

### జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి

**భువనగిరి రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో భారతీయ రెడ్డి జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి తెలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జ్ జైనేపల్లి శ్యాంసుందర్ రెడ్డి , ఎన్నికల ఇంచార్జ్ క్యాసాని శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రతి కార్యకర్తను కలుపుకుంటూ వెళ్లి గేలుపే



లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తుక్కపురం గ్రామానికి చెందిన పొట్ట రాజశేఖర్ ప్రధానమంత్రిగా చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాటూరు అనిల్ గౌడ్ . మండల సీనియర్ నాయకులు మట్టాంజనేయులు గౌడ్, కొత్తపల్లి చంద్ర శేఖర్, బుగ్గ దేవేందర్,భూక్య నరేష్ నాయక్, మాణిక్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, వివిధ గ్రామ శాఖల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ తరగతులు పరిశీలించిన ఆర్డీవో:

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 06 ప్రభాతవార్త:**

ఎన్నికల సిబ్బందికి సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతు వేదికగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక క్లస్టర్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు ఎన్నికల నిర్వహణపై థీరీ, ప్రాక్టికల్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ఓ రాజారాం, ఎంపీడీవో రాములు నాయక్, ఎమ్మార్వో లావణ్య, ఎంఈఓ మహదేవ్ రెడ్డి, ఎంపీఓ పద్మావతి, సూపర్డెంట్ లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీటీసీగా పోటీ చేస్తా

### గంపల శివకుమార్.

**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 6:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే కొండాయి ఎంపీటీసీగా పోటీ చేయడానికి తానుసిద్ధంగా ఉన్నానని ఏటూరు నాగారం కుచెందిన సీనియర్ పాత్రి కేయుడు గంపల శివ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను నిత్యం ప్రజాసేవకే అంకితం అవుతూ. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గత 15 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో రాణిస్తూ నిస్వార్థంగా సేవ చేస్తూ ఉన్నానని, ప్రత్యక్షంగా ప్రజాలకు సేవ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేయడం జరుగుతుందన్నారు. దళిత ప్రజా సంఘాలు. ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు యువత ఉద్యోగ సంఘాలు మేధావుల ఆహ్వానం మేరకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## మోటార్ సైకిల్ అపహరణ

**భువనగిరి రూరల్ అక్టోబర్ ౦6 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రం లోని 27వ వార్డు మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్ తన మోటార్ సైకిల్ ని (తిశి36అ 7661) రోజు మాదిరిగా ఇంటి ముందు పార్కు చేయగా ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన భువనగిరి పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పట్టాలు ఇవ్వాలని ధర్నా

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

గత 40 సంవత్సరాల నుండి కరీవిరాల రెవిన్యూ లోని 452 సర్వే నెంబర్లులో 18 మంది దళిత పేదలలు7 ఎకరాల 72 సెంట్లు సీలింగ్ భూమినీ 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నారని వారికి వెంటనే భూభారతిలో పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడారు.గత 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ భూమి మీద ఉన్న 18 మంది దళిత పేదలకు పట్టాలు ఇవ్వాలని గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్కు విన్నవించడం జరిగిందన్నారు.అదేవిధంగా అప్పటి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆర్డిఓ,నడిగూడెం తాసిల్దార్ ఎమ్మెల్యేలుగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, ప్రస్తుత ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి రెడ్డి కి వినతి పత్రాలు



అందజేశామన్నారు.అయినప్పటికీ ఇంతవరకు దళిత పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి దళిత పేదలతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంపతి పిచ్చయ్య,బాబు,నగేష్,గండమల్ల చిన్నిరయ్య,వాస నాగయ్య, తిర్పయ్య,ఎల్లయ్య,కిన్నెర లక్ష్మి,సంపతి రావులమ్మ,ఎలమంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికకు అభిప్రాయ సేకరణ : గెలుపు గుర్రాల ఎంపికకు కసరత్తు

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో వివిధ పార్టీల అధిష్టానాలు అభ్యర్థుల ఎంపికకు అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జడ్పీటిసి అభ్యర్థుల ఎంపికకు ప్రతి మండల నుండి ముగ్గురిని ఎంపిక చేసి పార్టీ అధిష్టానానికి పంపుతున్నారు.ముగ్గురిలో ఒకరిని నిర్ణయించి పోటీలో నిలపనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి పిసిసికి పంపుతున్నారు. జిల్లాలో 23 జడ్పీటిసి స్థానాలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. భారత రాష్ట్ర సమితి,బిజెపి పార్టీలు కూడా మండలస్థాయి లో అభ్యర్థుల ఎంపికకు అభిప్రాయాలు సేకరిస్తున్నారు.మండలస్థాయి లో సమావేశాలు నిర్వహించి గెలుపు గుర్రాలను ఎంపిక చేసి ఎన్నికల్లో కట్టి పోటీ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. టిఆర్ఎస్,బిజెపిపార్టీలు ఎంపీపీ,జడ్పీటిసి అభ్యర్థులను నిర్ణయించడంలో మండలస్థాయిలో అభిప్రాయసేకరణ చేస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నాటికి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. పార్టీల్లో ఏకాభిప్రాయము సాధించేలా అందరి ఆమోదంతో ఒకరిని ఎంపిక చేసేలా కృషి చేస్తున్నారు.మనస్పర్థలకు తావు లేకుండా సమన్వయంతో అంతా కలిసి ముందుకు సాగేలా అభ్యర్థులు ఎంపిక చేయనున్నారు.ముఖ్యంగా జనరల్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉంది.జనరల్ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక పార్టీల నాయకత్వానికి ఇబ్బందిగానే మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో జనరల్ స్థానాల సంఖ్య తగ్గింది. ఉన్న జనరల్ స్థానాల్లో పోటీ తీవ్రం కానుంది. పార్టీ మండలాల అధ్యక్షుల నుండి అభిప్రాయాలను సేకరిస్తూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీలు 12 ఉన్నాయి.ఈ మేరకు ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీల వివరాలను ప్రకటించింది.కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి,సిపిఎం,సిపిఐ, వైయస్సార్ కాంగ్రెస్, బి.ఎస్.పి, తెలుగుదేశం,ఎంఐఎం, సమాజ్వాద్ పార్టీ, అమ్మ ఆద్మీ, జనసేన పార్టీలకు మాత్రమే ఎన్నికల సంఘం గుర్తింపు ఇచ్చింది. ఆయా పార్టీలు మాత్రమే తమ పార్టీ అభ్యర్థులకు బిఫారాలు అందజేస్తే పార్టీ గుర్తులు ఇస్తారు. స్వతంత్ర అభ్యర్థులకు ఇతర గుర్తులను కేటాయిస్తారు.జిల్లాలో 1272 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 6,94,815 మంది ఓటర్లు నమోదయ్యారు.అయ్యా పార్టీల అభ్యర్థులకు ఓటర్ల జాబితాలను అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.అధికార యంత్రాంగం ఎన్నికల కోడ్ను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. బీసీల 42శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 8న హైకోర్టు ప్రకటించే తీర్పు కోసం వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎదురుచూస్తున్నారు. అందరి దృష్టి ఈనెల 8 పైన ఉంది.


# వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి

**రాజాపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మరింత వేగం పెంచాలని, వైద్యులు, సిబ్బంది చల్లూరుఅందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్ల కు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పల్లె దవాఖాన ని,రేణిగుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు.పల్లె దవాఖాన కి వైద్యం కోసం వచ్చిన వృద్ధులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ వైద్యం కోసం ఆసుపత్రి కి వచ్చారని, మందులు ఇస్తున్నారా , దవాఖాన లో మీరు వచ్చినప్పుడు సిబ్బంది అందరు ఉన్నారా, వెంటనే చికిత్స అందించారా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల వివరాలు అడిగి తెలుసుకుని వారికి నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు.పరిసరాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉండటంతో వెంటనే చెట్లను తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.శుభ్రం చేసిన వెంటనే ఫోటోను పంపాలని చెప్పగానే సంబంధిత కార్యదర్శి పల్లె దావకాన చుట్టూ శుభ్రం చేసి ఫోటోలను జిల్లా కలెక్టర్ కు పంపారు. పల్లె దవఖాన ఏఎన్ఎం కవిత తో మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎం.ఎల్.హెచ్.పి డిప్యూటేషన్ విషయంపై కలెక్టర్ దృష్టికి ఏఎన్ఎం తీసుకెళ్లారు. పక్కా భవన నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని రేణికుంట గ్రామంలో గౌడ చంద్రకళ, బొడ్డులక్ష్మి లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని. అవి ఏ ఏ దశ లలో ఇండ్ల పనులు పూర్తి కావచ్చాయని పరిశీలించారు. లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ కోటయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

సమాచార హక్కు చట్టం వారోత్సవాలను పురస్కరించుకోని సమాచార హక్కు చట్టంపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారము అవగాహన సదస్సు నిర్వహించారు. మండల తాహాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహనకలిగి ఉండాలని అన్నారు.అవగాహన పెంపొందించేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు వారోత్సవా లు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి మల్సూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావ్ మండల సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరు శివ, కార్యదర్శి కిన్నెర ఉపేందర్ రావ్ ,నోముల బుచ్చయ్య నోసిని కోటయ్య, నెమ్మది పున్నయ్య, అల్లే ఆనందు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ చిన్నవెంకన్న**

**మునగాల,అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కు గెలుపు ఖాయం అని గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న అన్నారు.సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ నరసింహాపురం గ్రామంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయమని,తమ పార్టీకి ప్రజల మద్దతు స్పష్టంగా ఉందని బిఆర్ఎస్ ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత అధికార ప్రభుత్వం యొక్క అసమర్ధ పాలన బిఆర్ఎస్ పార్టీ కి కలిసి వచ్చే అవకాశంగా మారుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని,పెండింగ్ లో ఉన్న బిల్లులు నిధులు విడుదల కాలేదని అన్నారు. ఈ అసంతృప్తే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురంలో అన్నదానం



**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

మండలంలోని వల్లాపురం గ్రామపరిధిలోని శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు ఎంతోనిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం భక్తులకు చనుపల్లికి చెందిన సోమిరెడ్డి మల్లారెడ్డి,అమరాబోయిన నాగరాజు, జక్కపల్లికి చెందిన పగడాల రామకృష్ణారెడ్డి ల సహకారం తో అన్నదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ పల్లా మోహన్‌రెడ్డి, ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, నూకపంగు వెంకన్న,నారాయణరెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ శాఖ అధికారిగా మల్సూర్



**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

మండల వ్యవసాయ శాఖ అధికారిగా గోలి మల్సూర్ నియామకమయ్యారు. సోమవారం ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. నల్లగొండలో ఏఈఓ గా పనిచేస్తూ పదోన్నతి పై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భం గా ఆయనను కార్యాలయ సిబ్బంది ఆహ్వానిస్తూ అభినందించారు.

# ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి: జిల్లా కలెక్టర్

త్రిపురారం.ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసే దిశలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి వాటిని



రోగులకు అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు వారిఅందిస్తున్న చికిత్స, మందులు తదితరములపై ఆరా తీసి



రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగుల సంఖ్య సాధారణ ప్రసవాల ను పెంచేలా చూడాలన్నారు. విధుల పట్ల నిరక్ష ్య ం వహించకుండా వైద్యారోగ్య సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు అవసరమైన మందులతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అంతకు ముందు స్థానిక గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి తరగతి గదులను విద్యాసామర్థ్యాలను పరిశీలించి వారి కి బోధన చేసి చాక్లెట్లు పంపిణీ చేశారు. మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య



కనుగుణంగా తరగతి గదుల్లే వని విద్యార్థులను కింద పడుకుంటున్నారని సమాచారంతో వెంటనే 100 పరుపులను వారికి అందించేలా చర్యలు చేపట్టారు. నిర్మాణంలో ఉన్న అదన పు తరగతి గదులను పరిశీలించి వాటి వెంటనే పూర్తి చేసేలా జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఆదేశించారు. పాఠశాల ఆవరణ లోతట్టుగా ఉందని అందుకు అవసరమైన మట్టి తోలించేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపల్ వై. భారతి కలెక్టర్ ను కోరారు. ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, గృహనిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రె డ్డి విజయ కుమారి, ఎంఈఓ రామావత్ రవి నాయక్, వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ తదితరులున్నారు.




## నందికొండ మున్సిపాలిటీ ప్రజలు ఇప్పటికైనా మేలుకోవాలి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 6*

గతంలో సాగర్లో ఉన్న ఏఆర్ బెటాలియన్ నల్గొండ తరలింపు... సాగర్ ప్రభుత్వ బిఈడి కాలేజ్ నల్గొండకు తరలింపు.... పైలాన్ పోస్ట్ ఆఫీస్ హాలియాకు తరలింపు.... డ్యాం ఉద్యోగులకు కుదింపు... హెల్త్ ఆఫీస్ తరలింపు..... పే అండ్ అకౌంట్స్ కార్యాలయం తరలింపు... కెనరా బ్యాంక్ హాలియాకు..... నేడు బీసీ గురుకుల డిగ్రీ కళాశాల.. రేపు గ్రామీణ బ్యాంకు అని గుసగుసలు.... రోడ్లపై జనజన సంచారం కంటే కోతుల కుక్కల హల్చల్.....

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పోతుగంటి శ్రీనివాస్ కు చోటు







నిడమనూరు ప్రభాతవార్త

అక్టోబర్6 గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన పోతు గంటి శ్రీనివాస్ కు చోటు దక్కింది. గత రెండు నెలల క్రితం గిన్నిస్ బుక్ అవార్డు ప్రిలిమినర్ కి ఎంపిక అయిన ఈనెల 5 న తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరము సివిట్ కాలేజీలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో తన పేరును నమోదు చేసుకున్నారు. పోతుగంటి శ్రీనివాస్ కరాటే లో దాదాపు 20 ఏండ్లు గా పదివేల మంది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆత్మరక్షణకు కరాటేలో శిక్షణ అందిస్తున్నాడు. ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అందించి ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలెవెల్ లో అవార్డులు సైతం అందించారు. ప్రస్తుతం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆత్మ రక్షణ విద్యను అందిస్తున్నారు. ఎన్నో ఏండ్ల కృషి పట్టుదలగా శ్రీనివాస్ కరాటే శిక్షణ అందించడంతోపాటు కరాటే లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన మెలకువలను నేర్చుకునేందుకు కరాటే లో శిక్షణ పొంది కరాటే ను మరింత విస్తృతం చేస్తున్నారు. ఇప్పటికీ ఎన్నో అవార్డులను ఆయన సాధించినప్పటికీ గిన్నిస్ బుక్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించాలని నిరంతరం సాధన చేశారు. ఆదివారం నిర్వహించిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు ప్రముఖులు,స్నేహితులు, జర్నలిస్టు సంఘాల మిత్రులు బత్తుల సూరయ్య, జువ్వి రాజు దోరేపల్లి ప్రసన్న కుమార్, దోసకాయల లింగయ్య, అరుణ్ కుమార్, నరహరి, అట్టెం రవి, చిత్రం ప్రసాద్, ఉమ్మడి వెంకట్ రెడ్డి, , కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పథకాలను ప్రజలకు వివరించండి



**ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలుపించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో కే బి ఆర్ గార్డెన్ లో మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వరరాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంకు హాజరై ఆయన మాట్లాడుతూ గత బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం చేశారని గుర్తు చేశారు.కాని రెండేళ్ల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల సందర్భంగా ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశావహువులు ఉంటే ఆయా మండలాల అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్తే వారిలో పరిశీలించి ప్రకటిస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజి ఎంపీపీ గందమాల అశోక్,మాజి ఎంపిటీసీ అరె ప్రశాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ,వెంకట స్వామి,మాజి వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,దశరథ,శ్రీపాల్ రెడ్డి,తుంగ కుమార్,పిక్క శ్రీనివాస్, దుసరి మురళి,ఆంజనేయులు, జహంగీర్, కర్రే అజయ్, అఖిల్, బండపల్లి మహేష్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి



*మోటకొండూర్ అక్టోబర్ 6 ప్రభాతవార్త*

మోటకొండూర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిపే



లక్ష ్యంగా పనిచేయాలని బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పళ్ళ వెంకటరెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్రి ఫంక్షన్ హాల్ లో సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ట యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం మండలంలోని 20 గ్రామపంచా యతీలలో స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేసే బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఆశావాహులు పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల అంజిరెడ్డి, పైళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎండి బురాన్, దూదిపాల రవీందర్ రెడ్డి, బైరోజు వెంకటాచారి, బీస కృష్ణంరాజు, ఎగ్గిడి కృష్ణ, రామచంద్ర రెడ్డి, మహేష్, మాజీ ఎంపిటీసీలు,మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# .నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల తరలింపు తాత్కాలికమే

## అది కూడా మన నాగార్జునసాగర్ నియోజకవర్గం లోనే

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 6*

నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాలను తాత్కాలికంగా నిడమనూరు కి తరలించడం చేస్తున్నామని సాగర్ బీసీ గురుకుల ప్రిన్సిపల్ తెలిపారు. వారు సోమవారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ గురుకులంలో ప్రారంభంలో కేవలం 1000 మంది విద్యార్థులకు మాత్రమే సరిపడి విధంగా భవన నిర్మాణం జరిగిందని ప్రస్తుతం ఇందులో ఇంటర్, డిగ్రీ, పాఠశాలకు చెందిన మొత్తం 1400 మంది విద్యార్థులు ఉండడం చేత సౌకర్యం




విషయంలో కొన్ని సమస్యలు తలెత్తడం, అదేవిధంగా డిగ్రీ విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల, గ్రంథాలయము, ఇతర సౌకర్యాలు లేకపోవడం ముఖ్యంగా డిగ్రీ విద్యార్థుల యొక్క ఆలోచన విధానాల ప్రభావము ఇంటర్, పాఠశాల విద్యార్థులపై ప్రభావం చూపుతుండడంతో పాఠశాల కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు వేరే చోటికి తరలించడానికి ప్రయత్నం జరిగింది.ఈ కళాశాలను తాత్కాలికంగా నిడమనూరుకి తరలించడం జరుగుతుందన్నారు.

ఇటీవల పైలాన్ కాలనీలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాల భవనాన్ని పరిశీలించడం జరిగింది. కానీ అది శిథిలావస్థకు చేరడంతో అక్కడ విద్యార్థులను సురక్షి తం సురక్షి తం కాదని అక్కడ నూతన భవన నిర్మాణం జరిగే వరకు డిగ్రీ కళాశాలను మన నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమానూరు కు తరలించడం జరుగుతున్నది. సాగర్ లోనే నూతన భవన నిర్మాణం అనంతరం ఈ కళాశాల సాగర్ లోనే యధావిధిగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కళాశాల తరలింపు విషయం పై వస్తున్న రకరకాల అసత్యపు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని వారు కోరారు.

# బౌబోయ్ కుక్కలు.. ప్రాణసంకటమే...?

**జనా వాసాలపై విరుచుకుపడి దాడి చేస్తున్న కుక్కలు...**

చిన్నారుల పట్ల ఆదమరిస్తే ప్రాణం తీసినట్లే...!

కొణిజర్ల మండలంలో పెరుగుతున్న కుక్క కాటు కేసులు..

.తొమ్మిది నెలల్లో 656 మందిపై దాడి..

నియంత్రించాలని అధికారులకు ప్రజలు వేడుకోలు...



*కొణిజర్ల అక్టోబర్ 06 ప్రభాత వార్త:*

గ్రామ సింహాలని కుక్కలకు మంచి పేరున్నా.. అది ఒకప్పటి మాటగా చెప్పవచ్చు.. కాగా నేడు మాత్రం అవే కుక్కలు కాస్త తిరగబడి జనావాసాలపై విరుచుకుపడి దాడి చేస్తూ గాయపరుస్తూ, ఎవరూ చూడకపోతే సింహాల్లా చంపి పీక్కు తింటున్న ఘటనలలు చుస్తే కుక్కలు ప్రాణసంకటంగా మారిందనడంలో సందేహం లేని వాస్తవం. ఇలా నిత్యం ఎదో ఒక చోట కుక్కల దాడుల ఘటనలు వింటూ చూస్తూనే ఉన్నాం.. ఇదే పరిస్థితి కొణిజర్ల మండలంలో కూడా విపరీతంగా దాపరించడంతో, వీటి సమస్యనెలా అదుపు చెయ్యాలో అర్థం కాని పరిస్థితి నెలకొనడంతో, ప్రజలు రోడ్లపై వెళ్ళాలంటే బిక్కు బిక్కు మంటూ తిరగాల్సి వస్తుంది.ఇదిలా ఉండగా.. ఈ సంవత్సరం కొణిజర్ల మండలంలో జనవరి నుండి సెప్టెంబర్ వరకు మొత్తం తొమ్మిది నెలల్లోనే 656 మంది మనుషులపై కుక్కలు డాడీ చేసి గాయపర్చినాయని స్థానిక పీహెచ్సీ వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబోయ్ కుక్కల బెడద గ్రామాల్లో తీవ్రంగా ఉందని, ఒక్కో గ్రామంలో ప్రతీ రోజు మూగ జీవాలపై దాడి చేసి చంపుతున్నాయని, అదమరిస్తే మనుషులు పైనా డాడీ చేసి గాయపరుస్తున్నాయని, ఇక చిన్నపిల్లలను వంటరిగా బయటికి పంపితే ఇంటికి తిరిగొచ్చే పరిస్థితి కరువై, కాపలా కాయల్సిన దుస్థితి వచ్చిందని, సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల పంచాయతీల పాలనాధికారులకు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఈ మధ్యనే కుక్కల సమస్యపై ద్రుష్టి సారించిన సుప్రీం కోర్టు.. కుక్కల బీతి నుండి ప్రజలను కాపాడేలా ప్రభుత్వం తక్షణమే స్పందించి నియంత్రణా చెర్యలు చేపట్టి, జనావాసాల్లో తిరగకుండా వాటి ప్రత్యేక వసతి ఉండేలా ఏర్పాట్లు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే..కావునా తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి కుక్కల నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.చికిత్స తప్పనిసరి... వైద్యులు రాధాకృష్ణ..కుక్క కాటు సమస్యలపై స్థానిక పెద్దగోపాటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాధాకృష్ణ మాట్లాడుతూపెంపుడు జంతువులు, కుక్కలు, కోతులు, పిల్లి, ఎలుక మారేవైనా సరే అవి కరిచినా, నోటితో పట్టుకున్నా సరే వాటి లలాజలం నుండి రేబిస్ వైరస్ సంక్రమించే అవకాశం కచ్చితంగా ఉందని, తద్వారా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, పెంపుడు జంతువులేగా ఏంకాదులేనని ఉదాసీనత వహించకుండా, దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యుల సూచనలు, సలహాలతో చికిత్స తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరినారు.


## స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం సిద్ధం



*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల సిపిఎం కమిటీ స మావేశం మద్దులపల్లి గ్రామం లో సోమ వారం సీనియర్ పార్టీ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రా బోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం పా ర్టీ అన్ని స్థానాల నుండి పోటీ చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,గుం డా వెంకట్ రెడ్డి,కిన్నెర రామచంద్రయ్య, రాయల సత్యనారాయణ,అడపా ఉపేం దర్,ఆర్ఎం లక్ష్మి ్మ,సకినాల శీను,లావుడి యా రామ,డేగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చొరబాటుపై వృద్ధ రైతు ఆవేధన





*గట్టుప్పల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామానికి చెందిన వృద్ధ రైతు జనగాం చిన్న మారయ్య తన భూమిలోకి అక్రమంగా చొరబడి దురాక్రమణ చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే....మారయ్య తండ్రి సంపాదించిన సర్వే నెంబర్ 366/2లో 26 గుంటల భూమి తన వారసత్వమని,పాస్‌బుక్ నంబర్ 128040020235,ఖాతా నెంబర్ 401 కింద రికార్డు ఉన్నదని తెలిపారు.అయితే గ్రామానికి చెందిన బొట్ట లాలయ్య ,అతని కుమారులు బొట్ట రాంబాబు,నాగరాజు,గిరిలు ఎటువంటి హక్కులు లేకుండా తమ భూమిలోకి చొరబడి సరిహద్దులను తొలగించి ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై సెప్టెంబర్ 1న గట్టుప్పల్ పోలీస్ స్టేషన్,22న చండూరు సిఐకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేధన వ్యక్తం చేశారు.సదరు వ్యక్తులు తమ కులం (ఎస్సీ) పేరుతో భయపెట్టి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని మారయ్య తెలిపారు.మా భూమి తిరిగి మాకు స్వాధీనం చేసి, అక్రమ చొరబాటుదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతూ మారయ్య విజ్ఞప్తి చేశారు.

## మచ్చల జింక మాంసం పట్టివేత..!

**-వివరాలు వెల్లడించిన అటవీ అధికారులు**

మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంగోత్ భద్రయ్య(65) అటవీ జంతువుల మాంసాన్ని తెచ్చుకొనగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వేటగాళ్ల నుంచి అటవీ మాంసాన్ని స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..భద్రయ్య ఇంట్లో 1కిలో బరువున్న మచ్చల జింక మాంసాన్ని ఉడికించినట్లు అటవీ శాఖ సిబ్బంది పరిశీలించినట్లు తెలిపారు. ఈమేరకు విచారణ సందర్భంగా నిందితుడు భద్రయ్య తన మేకలు, దేశీయ కుక్కలతో పాటు అవటీ ప్రాంతానికి క్రమం తప్పకుండా వెళ్తాడని వెల్లడించారు. కాగా భద్రయ్య ఒక పొదలో కొంత మాంసాన్ని చూసినట్లు, అనంతరం అట్టి మాంసాన్ని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇట్టి విచారణలో భాగంగా నిందితుడు భద్రయ్య తన అపరాధభావాన్ని ఒప్పుకున్నట్లు ప్రకటించారు. దీంతో అటవీ నేరానికి భద్రయ్య పాల్పడ్డాడని, నిందితుడు ఆంగోత్ భద్రయ్యను జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భూపాలపల్లి కోర్టు ముందు అరెస్ట్ చేసి హాజరుపరిచినట్లు పెగడపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. తనిఖీల్లో అటవీ శాఖ సెక్షన్ అధికారి అస్సాం ఖాన్, బీట్ అధికారి అఖిల్ రెడ్డి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి**

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-తాడిచర్లలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్, పోలింగ్ స్టేషన్‌ల తనిఖీ**

మల్హర్‌రావు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్లలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కాటారం డిఎస్పీ సూర్యనారాయణ నేతృత్వంలో కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్, సివిల్, టీజిఎస్పీ సిబ్బందితో జడ్పీటీసీ, ఎంపిటీసీ, సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీసుల ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్‌లను తకస్మీకంగా తనిఖీ చేసి పోలీసులకు స్థానిక ఎన్నికల నేపథ్యంలో పలు సూచనలను కాటారం డిఎస్పీ సూర్యనారాయణ చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలంతా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వాహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.




## మున్సిపాలిటీ దుకాణాల బహిరంగ వేలం

*చండూరు,6అక్టోబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చెందిన 2,3,12,15 గల దుకాణాలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుగనున్నదని మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణ ప్రజలకు,వ్యాపారస్తులకు ఈ దుకాణాలకు 5 సంవత్సరాల కాలపరిమితిపై కేటాయించనున్నారు.ఈ బహిరంగవేలంలో పాల్గొనుటకు ఈ నెల 17వ తేదీవరకు ధరఖాస్తులు సమర్పించాలని,వేలంలో పాల్గొనదలచినవారు రూ.2 వేలు కార్యాలయంలో చెల్లించి ధరఖాస్తుఫారం పొందాలని తెలిపారు.వేలంలో పాల్గొనేముందు 50వేల రూపాయల డిడిని ఏదైనా బ్యాంకునుండి మున్సిపల్ కమీషనర్‌కుగానీ,మున్సిపాలిటీ పేరుమీదగాని తీసి ధరఖాస్తుతోపాటు జతపరచి,మున్సిపాలిటీ కార్యాలయంలో సమర్పించి రసీదును పొంది,అట్టి దుకాణాలకు నిర్ణయించిన బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని,ధరావత్తు సొమ్ము 50వేల రూపాయల డిడి తిరిగి చెల్లించబడుతుందని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



*గట్టుప్పల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*

చౌటుప్పల్ మండలం కైతపురం గ్రామానికి చెందిన ముద్దం కృష్ణయ్య అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న గట్టుప్పల్ మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం సోమవారం మాలిగా లింగస్వామి ద్వారా వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తమవంతు సాయం అందిస్తూ అండగా ఉంటామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ధర్మంగా భావించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం అక్రమ అరెస్టులతో రైతులను

## నిర్భంధించింది త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు



*గట్టుప్పల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*

హెచ్ఎండిఏ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అక్రమ అరెస్టులతో నిర్భంధించడం ప్రజాస్వామ్యంపై ఘోర దాడి అని రైతు సంఘాలు తీవ్రంగా విమర్శించాయి.ప్రజల సమస్యలను చెప్పుకునే హక్కును హరించడం,రైతులను తీవ్రవాదులకంటే అన్యాయంగా చూడటం రాష్ట్ర ప్రభుత్వ నిజస్వరూపానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది రాక్షస రజాకార్ పాలన తప్ప మరోటి కాదని ఇలాంటి తంత్రాలతో ప్రభుత్వం రానున్న ఏ ఎన్నికల్లోనైనా పాతాళానికి పడిపోవడం ఖాయమని రైతు నాయకులు హెచ్చరించారు.అరెస్టు అయినవారిలో కర్నాటి వెంకటేశం,ముసుకు బుచ్చిరెడ్డి,ఖమ్మం రాములు,పెద్దగాని నరసింహ,బొబ్బలి చంద్రయ్య,రైతులు మోదుగు సత్తిరెడ ్డి,శేఖర్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,అల్వాల్ రెడ్డి,వెంకట్‌రెడ్డి,వర్కాల యాదగిరి,కట్ట వెంకన్న,తదితరులు ఉన్నారు.

# విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం





**కట్టంగూర్,అక్టోబర్ 6, ప్రభాతవార్త,** విద్యార్థులు విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇంపాక్ట్ మోటివేషన్ ట్రైనర్ దెండె ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ వికాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టు నిత్య సాధన చేయటంతో మెరుగుపడుతారని తెలిపారు. దేశ భవిష్యత్ యువత చేతిల్లోనే ఉందన్నారు. యువత మానసికం గా, శారీరకంగా, సామాజిక ఎదుగుదలకు యువ వికాస్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని సాధించేవరకు పట్టుదల, క్రమశిక్షణతో శ్రమించాల ని సూచించారు. పఠనం, క్రీడలు, సేవా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి యువ వికాస్లో భాగమేనన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ అంబటి అంజయ్య, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్, ఉపాధ్యా యులు కొంక ఆంటోని, చిన్ని శ్రీనివాస్, పంతంగి విఠల్, ఎండీ అబ్దుల్ గఫార్ ఉన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీవేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త :**





చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం అష్టాదశ వార్షిక కళ్యాణ మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అక్కినేపల్లి భీష్మాచార్యులతో పాటు పలువురు పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మొదటి రోజు స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ జ్యోతి స్థాపన, నవ కళాశాభిషేకం, అలంకార దివ్యదర్శనం, మాధ్యాహ్నిక ఆరాధనతో పాటు ప్రత్యేకంగా అగ్నిప్రతిష్ఠ, సుదర్శన హోమం నిర్వహించారు. ఈకార్యక్రమాలలో ఆలయ చైర్మన్ నర్ర మోహన్ రెడ్డి ఆమె సతీమణి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోద ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. నేడు (మంగళవారం) నిత్య పూజలతో పాటు స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం, వడి బియ్యం పోసే కార్యక్రమంతో పాటు భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడబోయిన లింగయ్య, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు గాను డాక్టరేట్ పట్టా

**డిండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**







గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు సేవ చేయాలన్న సేవా దృక్పథంతో పేదలకు వైద్య సేవలను తక్కువ ఖర్చులో అందిస్తున్నానని డాక్టర్ ఎండి జిలాని అన్నారు. హైదరా బాదులో సోమవారం రోజున డే స్ప్రింగ్ థియోలాజికల్ యూని వర్సిటీ యూఎస్ఏ వారు నిర్వహించిన డాక్టరేట్ పట్టా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స ద్వారా చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నం దుకు నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం నిజాంబాద్ గ్రామానికి చెందిన ఎండి జిలాని కి గౌరవ డాక్టరేట్ పట్టాను కార్యక్రమం నిర్వహకులచే అందుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టరేట్ పట్టా పొందిన ఎండి జిలాని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అనునిత్యం నిరుపేదల కోసం నా యొక్క సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టా పొందడంతో పాటు సమాజంలో మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# తాడ్వాయి జెడ్పిటిసి బరిలో బొల్లు రమేష్ కుమార్ ముది రాజ్

### ములుగు జిల్లా తాడ్వాయి మండలం జెడ్పిటీసి బిసి లకు రావడం హర్షదాయకం,

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ కుమార్ ముది రాజ్ ఆశించడం, ఆపార్టీకి కలిసి వచ్చే అంశంగా ప్రజలు చర్చించు కొంటున్నారు

**మేడారం ప్రభాతవార్త క్టో 06** ములుగు జిల్లా లో ముదిరాజ్ కులం బలమైనది ఆ సామాజిక వర్గం అడుగే ఏకైక సీటు కూడా తాడ్వాయినే అన్నారు రమేష్ కుమార్ ముదిరాజ్ కు తమ సామాజిక వర్గం తో పాటు ఆదివాసీ సామాజిక వర్గంలో బలమైన పట్టు ఉన్నది వనవాసి కళ్యాణ పరిషత్ వారు ఇప్పటికే మద్దతు ఇస్తామని బరిలో ఉండాలని సంప్రదింపులు చేసినట్లు తెలిసింది యాదవ మహాసభ లంబాడి న్యాయ వేదిక వారుకూడా మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించారుగత స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ నీయులు డాక్టర్ బండా ప్రకాశ్ ములుగు జిల్లాలో పర్యటించి యాదవ ముదిరాజ్ సామాజిక వర్గాలను ఏకం చేయడం వలన అప్పటి జిల్లా పరిషత్ ఎన్నికలు వన్ సైడ్ వార్ గా నిలిచాయన్నారు అనేది ప్రజలకు తెలిసిన సత్యం గ ఉండిఇప్పుడు కూడా గోవింద రావు పేట మల్లంపల్లి వాజేడు స్థానాన్ని యాదవులు ములుగు స్థానాన్ని రెండు కులాలవారి రంగంలోకి దిగి అవకాశాలు ఉన్నాయి సామాజిక వర్గం ఆశిస్తున్నారు అని తెలిసింది మళ్ళీ ఇప్పుడు డాక్టర్ బండా ప్రకాశ్ ఎన్నికల ప్రచారం లోకి దిగితే పార్టీలకు అతీతంగా వార్ వన్ సైడ్ గా మారే సూచన లున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారురమేష్ కుమార్ ముదిరాజ్ ప్రభావం ములుగు వేంకటా పూర్ గోవిందరావు పేట ఏటూరు నాగారం వాజేడు ములుగు మండలాల పై పూర్తి ప్రభావం ఉంటుందని చర్చలు జరుగుచున్నాయని తెలిసింది తాడ్వాయిలో జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు కాంగ్రెసులో ఎంతోకాలంగా పనిచేస్తూ వచ్చాన్నారు. మండల ప్రజలకు సుపరిచితుడిని అన్నారు. తానుకూడపోటిలో ఉంటు నిలబడు తాన్నారు కాంగ్రెసు అధిస్టానం తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.




# కొడుకు మరణంలో కూడా మానవత్వం చాటుకున్న తల్లిదండ్రులు...



**నార్కట్పల్లి ప్రభాతవార్త 06**

బావిలో పడి మరణించిన నల్లగొండ నల్లగొండ రిషిక్(17) తల్లిదండ్రులు నల్గొండ నాగరాజు మరియు స్వాతి తమ కొడుకు మరణంలో కూడా మానవత్వం చూపించారు. స్నేహితులందరూ కలిసి ఒకచోట గడిపేందుకు బయటకు వెళ్లి ఉండగా ఇద్దరు స్నేహితులు మరణించిన విషాదం అందరికీ తెలిసిందే. తీవ్ర దుఃఖంలో ఉన్న రిషిక్ తల్లిదండ్రులు తమ కుమారుని కళ్ళను లయన్స్ క్లబ్కు దానం చేశారు. తమ కొడుకు కళ్ళ ద్వారా మరొకరు చూడాలని కోరుకుంటున్నామని వారు చెప్పారు. ఆ కళ్ళతో ప్రపంచాన్ని చూడగలిగితే తాము సంతోషంగా ఉంటామని వారు చెప్పారు. తరువాత, పట్టణంలో జరిగిన అంత్యక్రియల్లో చాలా మంది పాల్గొని సంతాపం తెలిపారు.

# లింగారెడ్డికి శ్రద్ధాంజలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 06**



మండలంలోని ఎనుగులుదూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మద్ది నర్సి రెడ్డి అకాల మరణం చెందడంతో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య లింగారెడ్డి మృత దేయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకు సమ్మయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మైల జయరామ్ రెడ్డి.



**మంగపేట అక్టోబర్6, ప్రభాత వార్త.** పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న ఆదేశాల మేరకు, సోమవారం ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకు పవన్ తండ్రి ఆకు సమ్మయ్య గత కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ములుగు మండలం లోని పత్తిపల్లి గ్రామం లో వారి నివాస కేంద్రం లో ఆయన స్వర్గస్తుల అవ్వగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య,జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, నిమ్మల రాంబాబు, మేడిపల్లి సత్యం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కేవిపిఎస్, పేరెంట్స్, విద్యార్థులు వినతి





**నల్లగొండ కలెక్టరేట్ అక్టోబర్ ౦౬, ప్రభాతవార్త** ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన "బెస్ట్ అవైలబుల్ స్కీమ్" కింద గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ."విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి, విద్యార్థులను తిరిగి ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించాలి" అని డిమాండ్ చేశారు. ఆందోళన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి కారును అడ్డగించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20,038 స్కూల్స్‌లో 23 వేలమంది లీది విద్యార్థులు, 7 వేలమంది లీగి విద్యార్థులు బకాయిలు చెల్లించకపోవడంతో స్కూల్ యాజమాన్యం వారిని బయటకు పంపిందని తెలిపారు. ప్రైవేట్ స్కూల్ యజమానులు కూడా పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఎటువంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థుల సమస్యలపై స్పందించి, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో చర్చించి విద్యార్థులను స్కూళ్లలో, హాస్టళ్ళలో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ గారికి వినతి పత్రం సమర్పించగా, ఆయన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు కార్తీక్, మామిడి జగన్, స్వామి, గాదె నర్సింహ, శోభన్, పేరుమాళ్ళ సాహితి, అరుణ, రాజేశ్వరి, లక్ష్మి, సోమని, శ్యామ్, నరేష్, నామ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేర నియంత్రలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి

నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి





**నల్గొండ రూరల్ అక్టోబర్ ౦౬, ప్రభాతవార్త:** నల్గొండ మండలం నర్సింభట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, సిఐ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. డి.ఎస్.పి శివరాం రెడ్డి మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడానికి మరియు ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. మరియు నేరస్తులను గుర్తించడంలో ఎంతగానో ఉపయోగపడుతాయని వారు అన్నారు. కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు తక్కువ జరుగుతాయి అని, ఒకవేళ జరిగిన నిందితులను పట్టుకోవడానికి సులభం అవుతుందని వారు తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మందితో సమానమని అన్నారు ప్రజలు అందరు తమ ఇళ్ల వద్దా, షాప్ ల వద్ద సీసీ కెమెరాలు ఎర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుల్ తిరుమలేష్, జెల్ల కోటిలింగం, ప్రొఫెసర్ శ్యాంసుందర్, తాజుద్దీన్, గుండు వెంకటేశం, పంతంగి లింగయ్య, బొమ్మగోని సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి, బల్లెం ప్రవీణ్ కుమార్, గుండెబోయిన సైదులు, చామకూరి మహేష్, కాసాని లింగస్వామి, ముక్కంలా శేఖర్, అంబటి సత్తయ్య, అంబటి అంజయ్య, మేఘనాథ్, సుధాకర్, మాధగోని సత్తయ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్౦౬,ప్రభాత వార్త:** వచ్చే స్థానిక ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు, సోమవారం మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్త సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే సుస్థిరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక రైతులు,నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నిలబెట్టే ప్రతి ఒక్క అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మాజీ ఎంపీటీసీల ఫోరం బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం సామ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నిర్వహించాలి



**అడ్డగూడూరు,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండలంలో రెండవ సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయా అంశాలపై అవగాహన కల్పించి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, జడ్పిటిసి ఆర్ ఓ నరసింహ, తాహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీవో ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 6 :**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టు కొరకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు తెలిపారు. స్టాటిస్టిక్స్ అతిథి అధ్యాపక పోస్టు(01) ఈ నెల 7 నుండి 8 వరకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో స్వయంగా సమర్పించాలన్నారు. సంబంధిత పీజీలో 50!! మార్కులు పొందిన ఎస్సీ, ఎస్టీ 55!! మార్కులు పొందిన ఇతరులు అర్హులు. పీ హెచ్ డీ/నెట్/స్లేట్/సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## కార్మికురాలిని పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 6:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి.ఎల్లమ్మ ను సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది. బుధవారం డ్యూటీ కోసం తన ఇంటి కాడ నుంచి హాస్పిటల్ కి వస్తుండగా ప్రమాదం జరిగిందని ఆ ప్రమాదంలో గాయాలైనవి అని అన్నారు. హాస్పిటల్ సూపరిండెంట్ తో మాట్లాడి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,హాస్పిటల్ సూపరెండెంట్ అరుణకుమారి డిప్యూటీ సూపర్డెంట్ నగేష్, బరిగల వెంకటేష్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇలాంటి పక్షపాతం లేకుండా ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఎస్ వి రామరాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమ తమ కార్యచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. ఈ నెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, బీఆర్ఎస్ పార్టీలు ఆయా పార్టీల చెందిన ముఖ్య నాయకులు పార్టీల సమావేశాలను ఏర్పాటు చేసి ఆశావహుల పేర్లను సేకరిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు దశా దిశా నిర్దేశించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ కేతనం ఎగురవేస్తుందని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. గతంలో జరిగిన



తప్పిదాలను సరి చేసుకుంటూ రానున్న స్థానిక ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, నాయకులు చెంగల వెంకట కిషన్ రావు, గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్, కొంతం లింగయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు చింతల సుదర్శన్ రెడ్డి, పిట్టల అశోక్, గాదె కవిత, గోలి సంతోష్ రెడ్డి ఆల్వ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాసామిక చర్య

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**భువనగిరి రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా సోమవారం రైతు నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాసామిక చర్యఅని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు దాసరి పాండు అన్నారు. ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల భూసమస్యలు పరిష్కారం చేస్తామని, రాష్ట్రంలో ప్రజా పరిపాలన ఉంటుందని ప్రతి సమస్య పైన ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి



20 నెలలు దాటినప్పటికీ త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు అనేకమార్లు మార్కెట్ వాల్యుయేషన్ ప్రకారంగా రేటు ఇవ్వాలని, అలాట్మెంట్ మార్చాలని ఆందోళనలు పోరాటాలు చేసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులు పేద,మధ్యతరగతి రైతులు అని మార్కెట్ రేటు ఇవ్వకపోవడంతో ఉన్న ఒకటి రెండు ఎకరాల భూమి త్రిబుల్ ఆర్ రోడ్డులో పోవడం వల్ల రైతులు జీవన ఉపాధి కోల్పోతున్నారని ఇప్పటికే ప్రాజెక్టుల లో రోడ్ల వెడల్పులలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నేటికీ డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భూనిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఓవల్దాస్ సతీష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేస్తూనే, మండల సమగ్రాభివృద్ధి కోసం గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యల పరిష్కార కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ ఉమర్, సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, నాయకులు బాలబోయిన జంగయ్య, బండారు శ్రావణ్, మేకల బాబు, మాదారం శివకుమార్, మద్దూరి ఐలయ్య, జక్కి మల్లేశం పాల్గొన్నారు.

## కుల నిర్మూలన, సమానత్వంపై కెవిపిఎస్ పోరాటం

**భువనగిరి రూరల్ అక్టోబర్ 06 ప్రభాతవార్త :**
కులవివక్ష వ్యతిరేక పోరాటసంఘం 28 వ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 28వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఏర్పడిన నాటి నుండి దేశంలో, రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న కుల వివక్ష, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, సాంఘిక బహిష్కరణలు, కుల దురంకార హత్యలు, విద్యా వైద్యం ఉపాధి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడుపుతూ, సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించింద 63 రకాల వివక్షతలను గుర్తించి జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది ఈ సంఘం ఆధ్వర్యంలో 17 రకాల హక్కుల కొరకు జీవోలను తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించింది అని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో దళితులకు ద్రోహం చేసే అనేక చర్యలకు పాల్పడుతుందని, రాజ్యాంగ రద్దుకు రిజర్వేషన్లు తొలగించడానికి ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని భవిష్యత్తులో సంఘం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు సమరశీల పోరాటాలు నడుపుతూ, దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, వనం రాజు, ఎండి సలీం, బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో సుధారాణి

**రామన్నపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ ఎన్. సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్యుల, సిబ్బందిల హాజరు పట్టికలను పరిశీలించి, సకాలంలో రోగులకు అందుబాటులో ఉండని వైద్యుల పట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆస్పత్రికి సమయానికి రాని వైద్యుల గూర్చి సీ.ఈ.ఓ ఆరా తీశారు.

## ప్రజల కోసం పోరాడే సిపిఐ పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించండి

**రామన్నపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు అవగాహన ప్రకారం ఉంటాయని, సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక త్యాగాలు చేసిందని, పదవులు కూడా త్యాగం చేసిందని, ప్రజలందరూ గమనించి సిపిఐ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీలుగా, సర్పంచ్,,వార్డ్ నెంబరులు గా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కోరారు. సోమవారం సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, రచ్చ యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, భగవంత గంగాపురం వెంకటయ్య ,గాలయ్య, ఊట్కూరి కృష్ణ , కళ్ళెం జగన్నాథం, శివరాత్రి సమ్మయ్య ,పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేని కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్



**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాస గృహంలో సోమవారం బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీబీనగర్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి తనకు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్, పంజాల గణేష్, పంజాల లాలయ్య, పాలకూర వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# గుండెపోటుకు గురై మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణ మృతి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పరామర్శ..

### పలువురు సంతాపం



**మిర్యాలగూడ. అక్టోబర్ 6 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణం లోని 14వ వార్డు రాం నగర్ మాజీ కౌన్సిలర్ గంధం రామక్రిష్ణ సోమవారం మృతి చెందారు. మధ్యాహ్నం ఇంట్లో ఉన్న రామక్రిష్ణ (50) ఒక్కసారిగా తీవ్ర గుండె పోటుతో అస్వస్థకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన మాక్స్ కేర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యు లు పేర్కొన్నారు. మృతునికి భార్య సంధ్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు... ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల సంతాపం మాజీ కౌన్సిలర్ గంధం రామక్రిష్ణ మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హైదరాబాద్ నుంచి హుటా హుటిన మిర్యాలగూడ చేరుకున్నారు. నేరుగా రాంనగర్ లోని రామక్రిష్ణ నివాసానికి వెళ్లి రామక్రిష్ణ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. రామక్రిష్ణ మృత దేహానికి ఎమ్మెల్సి కేతావత్



శంకర్ నాయక్ రామకృష్ణ మృతదేహాన్ని పరామర్శించి పూలమాలేసి నివాళు లర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వా వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, జానీ, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, ఆవుల దేవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, కోదాటి అనిల్, మీడియా ఇంచార్జ్ శరత్,నాయకులు సిద్దు నాయక్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తదితరులు నివాళులు అర్పించారు.

# క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ ఎంపిక



**మిర్యాలగూడ. అక్టోబర్ 6 ప్రభాతవార్త** స్కూల్ గేమ్ ఫెడరేషన్ శీబినీ నల్గొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్ ను స్థానిక మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులో బాక్సింగ్ కోచింగ్ సెంటర్ నందు 14 !! 17 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్ ను స్థానిక ఎంఈఓ బాలు నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ జిల్లా నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు తమ ఉత్తమ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షనీయమన్నారు. చిన్న తనం నుండే బాక్సింగ్ ను ఎంపిక చేసుకొని ప్రదర్శించడం గొప్ప విషయం అన్నారు..గెలుపు ఓటములు సహజమన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శీబినీ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల మాట్లాడుతూ శీబినీ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బాక్సింగ్ సెలక్షన్ ను మిర్యాలగూడ బాక్సింగ్ కోచ్ రవీందర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.14, 17 సంవత్సరాల బాలబాలికలను వెయిట్ విభాగాల వారీగా సెలక్షన్స్ చేసి ఈనెల 10 నుండి జరిగే శీబినీ స్టేట్ బాక్సింగ్ పోటీలో పాల్గొనేందుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. క్రీడాకారులందరూ ఉత్తమ ప్రదర్శన ద్వారా స్టేట్ కు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీబినీ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి, సీనియర్ ఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంగా సైదులు,బాల్తి వెంకటరత్నం,శమీమ్ అక్తర్, నాగలక్ష్మి ్ర,,రవీందర్, సురేందర్ రెడ్డి సావిత్రి ,జనార్దన్ రెడ్డి, అశ్రఫ్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా క్రికెట్ లీగ్ విజేతగా క్లియో జుట్టు

**మిర్యాలగూడ, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక హౌజింగ్ బోర్డ్ కాలనీలోని క్లియో స్పోర్ట్స్ మైదానంలో వారం రోజుల పాటు జరుగుతున్న “దసరా క్రికెట్ లీగ్“ టోర్నమెంట్ లో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో క్లియో జుట్టు విజేతగా నిలిచింది.చేతన్ క్రికెట్ అకాడమీ సూర్యాపేట, క్లియో క్రికెట్ అకాడమీ మిర్యాలగూడ మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో క్లియో జుట్టు 16 పరుగులతో విజయం సాధించిందని టోర్నమెంట్ నిర్వాహకులు కోచ్ కావలి వెంకన్న తెలిపారు.టోర్నమెంట్ లో ఆల్ రౌండర్ ప్రతిభను కనబరిచిన ధీరజ్ రామస్వామి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపికయ్యాడు. బెస్ట్ బ్యాట్స్ మన్ గా మంజునాథ్, బెస్ట్ బౌలర్ గా ఈశ్వర్,




బెస్ట్ ఫీల్డర్ గా సాధిక్ పాషా, ఫైనల్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా డోలా కృష్ణలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు రామకృష్ణ, రాజు, అనుదీప్, మస్తాన్ అతిథులుగా సాయి కృష్ణ, జవహర్ లాల్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బైఠాయించి పోడురైతుల నిరసన.

### పోడు రైతులు అటవీ అధికారుల మధ్య వాగ్వాదం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 6** మండలంలోని చినబోయిన పల్లి గ్రామంలోని పోడు రైతులు తమ భూములు తమకే కేటాయించాలంటూ సోమవారంజాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పోడు రైతులకు అటవీశాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చిన్నబోయినపల్లిలో జాతీయ రహదారి 163 పక్కనున్న సుమారు 150 ఎకరాల అటవీ భూములను గత మూడు దశాబ్దాల నుండి పోడు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న 69 మంది రైతుల భూములను గతేడాది అటవీశాఖ అధికారులు పండ్ల తోటల పెంపకంతో జీవనోభృతి కల్పిస్తామని స్వాదినం చేసుకున్నారని,కొన్ని నెలలుగా పండ్ల మొక్కలు నాటుతూ 70 ఎకరాలలో పండ్ల మొక్కలను నాటారనీ,మిగిలిన 80 ఎకరాలలో సోమవారం అటవీశాఖ అధికారులుతుమ్మ మొక్కలు నాటు తుండడంతో విషయం తెలిసిరైతులంతా కలిసి అడ్డు కోవడంతో, ఉన్నతాది



.కారుల సూచనల మేరకు తుమ్మ మొక్కలు నాటడం జరుగుతుందని అటవీ అధికారులు తెలపడంతో, అటవీశాఖ అధికారులకు పోడు రైతులకు వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణ వాతావరణం నెలకొంది.అధికారులు వినకపోవడంతో బాదిత పోడు రైతులంతా జాతీయ రహదారి 163 పై బైటాయించి ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి , మా భూములు మాకె కావాలి అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

## మిర్యాలగూడ వార్త



# రిజర్వేషన్ల పెంపు అడ్డుకోవడం సరికాదు

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్



**మిర్యాలగూడ. అక్టోబర్ 6 ప్రభాతవార్త** బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదనిబీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలోఅత్యధికంగా 62!! బీసీలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను కల్పించుటకు అంగీకరించిన నేపథ్యంలో, కొందరు కోర్టు కేసుల ద్వారా రిజర్వేషన్లు అడ్డుకునే కుట్ర చేయడం నీచ రాజకీయం అన్నారు. 6 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్రం బీసీ రిజర్వేషన్లని ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. గంగాధర్, ఉపేందర్, మహేష్, కుమార్, రాజేందర్, సాయి, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు, డ్రగ్స్ పై సల్కునూరు క్రాస్ రోడ్డు వద్ద వేశధారణ

### ఫ్లెక్సీ తో ప్రచార అవగాహన ప్రదర్శన

**వేములపల్లి ,అక్టోబర్ 06 ప్రభాతవార్త** యువత, బాలలు జీవితాలను చిత్తు చేస్తున్న గంజాయి, మత్తు పదార్థాలు నివా రించేందుకు వేములపల్లి మండల పరిధిలోని సల్కు నూరు క్రాస్ రోడ్డు పై సూర్యా పేట జిల్లా ముది రాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని



చేస్తున్న రాచకొండ ప్రభాకర్ యువతకు ఫ్లెక్సీలతో గంజాయి డ్రగ్స్ పై వ్యతిరేకంగా మత్తు బారీన పడుతున్న యువత,మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు రాష్ట్రవ్యాప్త జన చైతన్యము చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీతో విచిత్ర వేశధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు.

# జస్టిస్ గవాయిపై దాడిహేయమైన చర్య

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి ఘటనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట.దేవదానం తీవ్రంగా ఖండించారు. జస్టిస్ గవాయిపై క్షణికావేశంలో జరిగిన దాడి కాదని, పథకం ప్రకారం కుట్రపూరితంగా చేసిన దాడి అని కోట.దేవదానం పేర్కొన్నారు. సుప్రీంకోర్టు భారత రాజ్యాంగానికి కస్టోడియన్ అని, దాని ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే రాజ్యాంగంపై దాడి చేసినట్టే అని ఆయన పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని, దానిపై దాడి చేయడం భారత ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని కోట దేవాదానం ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట.దేవదానం డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం మన అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను ప్రసాదించిందని, ఆ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు.

# యూరియా కోసం రైతుల పాట్లు

## చిల్లేపల్లిలో యూరియా కోసం రైతుల గందరగోళం

*నేరేడుచర్ల అక్టోబర్ 6 (ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో రైతుల యూరియాపాట్లుకొనసాగుతున్నాయి, ప్రస్తుత వానాకాలం పంట సీజన్ లో వరి నాట్ల ప్రారంభం నుండి రైతులు ఆయకట్టు ప్రాంతంలో యూరియా కొరతతో తల్లడిల్లుతున్నారు, నేడు చిల్లేపల్లి సహకార సంఘానికి యూరియా రాగా స్థానిక రైతులు ఇతర గ్రామాల రైతులకు యూరియా ఇవ్వవద్దని కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది, మండలంలో ఆయా సహకార సంఘాలకు, ఎరువుల డీలర్ల వద్దకు యూరియా



ఎప్పుడు వచ్చినా రైతులు వేచి ఉండి బారులు తీరి సమయం వృధా చేసుకుంటూ పడిగాపులు కాస్తూ యూరియాను తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది, యూరియా కోసం పూటలకొద్దీ వేచి ఉండి వరి సాగు కన్నా యూరియా కొనుగోలు కోసమే సమయం ఎక్కువ కేటాయించాల్సి వచ్చిందని పలువురు రైతులు వాపోతున్నారు, పిలక అభివృద్ధి చెందిన దశ తర్వాత యూరియా ఎంత అందించిన పిలకశాతం పెరగదని, కేవలం వరిఎత్తు ఎదుగుదల పచ్చదనం రాదని ఆలస్యం అయితే పచ్చదనము లేక పిలకశాతం తగ్గి వెన్నల సంఖ్య తక్కువగా ఉండి దిగుబడిపై ప్రభావం చూపుతోందని అందుకనే అదను ప్రకారం యూరియా వేయాలని రైతులు తపన పడుతున్నారు, దీనికి తోడు పలువు రైతులు రానున్న రబీ పంటకు సైతం ఎరువులు తీసుకెళ్లి నిలువ చేసుకుంటున్నారని అందుకనే యూరియా కొరత మరింత తీవ్రమైందని వ్యవసాయ అధికారులు అభిప్రాయపడుతున్నారు, ప్రభుత్వము ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రైతులకు సరిపోను యూరియాను సరఫరా చేయాలని కోరుతున్నారు




## 11 కోట్లతో 3 మంచినీటి ట్యాంకుల నిర్మాణం

*నేరేడుచర్ల అక్టోబర్ 6 (ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోప్రజల దాహార్తిని తీర్చడం కోసం అమృత్ 20 పథకం కింద 11 కోట్ల రూపాయలతో 12 లక్షల నీటి సామర్థ్యం కలిగిన మూడు వాంచినీట వర్ధ కాలనిర్మాణవనులు జరుగుతున్నాయి, ఈ మంచినీటి పథకాలకు 299 23 సంవత్సరంలో పరిపాలన అనుమతులు రాగా 291124 న నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, స్థానిక పద్మావతి వెంచర్ లో 6 ఆరు లక్షల లీటర్లు, అంబికా వెంచర్ లో 3లక్షల లీటర్లు, సాయి హనుమాన్ వెంచర్ లో 3లక్షల లీటర్ల నీరు సామర్థ్యం కల మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులనుసాగుతున్నాయి,ఇప్పటికే మున్సిపాలిటీలో 10.10 లక్షల నీటి సామర్థ్యం గల మంచినీటి ట్యాంకులు ఉన్నాయి, నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణంతో మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22.10 లక్షల నీటి సామర్థ్యం గల మంచినీటి ట్యాంకులు అందుబాటులోకి రానున్నాయి, నూతనంగా నిర్మిస్తున్న ఈ మంచినీటి ట్యాంకులు 2026 సంవత్సరానికి పూర్తి కానున్నాయి, ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఏర్పడుతుంది

# శ్రీ స్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెర్వు అక్టోబర్ 06 (ప్రభాత వా*

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో సోమవారం సందర్భంగా పౌర్ణమి సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు విలువ అర్చనలు, మారేడు ధళములతో అర్చనలు, శత ఘటాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు దైవ నామ స్మరణ భజనలు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరధనలు, ఘనంగా జరిగాయి.లలిత దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు అన్న ప్రసన్న వితరణ దాత: పల్లె ధనురెడ్డి ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి: నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ : చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల



నర్సింహా రెడ్డి తో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత అందించిన స్నేహితులు

### రూ 70 వేల ఆర్థిక సహాయం...



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 6, (ప్రభాతవార్త :*

స్నేహం చేయడమే కాదు ఆపద లో ఉంటే ఆదుకునే మిత్రుల మంటూ చేయూతతో స్నేహ హస్తం అందించి చనిపోయిన మిత్రుని కుటుంబానికి ఆసరాగా నిలిచిన మిత్రులను పలువురు అభినందిస్తున్నారు. ఇటీవల పట్టణంలో 23 సంవ త్సరాల క్రితం స్థానిక !!వివేక వర్ధిని జూని యర్ కాలేజీ మొదటి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయంగా కలు సుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అందరూ ప్రతి స్నేహితుడి కుటుంబం బాగోగు లు తెలుసుకొని ఆపద లో ఉన్న మిత్రుల కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ క్రమంలో పట్టణం లోని గోవిందపురానికి చెందిన తమ మిత్రుడు వీసం మధు 4 సంవత్సరాల క్రితం కోవిడ్ తో చనిపోగా భార్య పోషణ, పిల్లల చదువుల కోసం నాటి తోటి స్నేహితులు రేటోజు ఉమాకాంత్ రూ 50 వేలు, బోనాల అజయ్ రెడ్డి లు రూ 20 వేలు మొత్తంగా అందించిన రూ 70 వేలు నగదు ను సోమవారం!! మిత్రుడు వీసం మధు భార్య సింధు కి మిత్రులు అందజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రామిశెట్టి శ్రీనివాస్, చిలక రాజు సతీష్, హాసన్, సాయికు మార్, మస్తాన్ తదితరులు పా ల్గొన్నారు.

# రెడ్డిగాండ్లను బీసీలలో అనర్హులుగా ప్రకటించాలి..!

**-కలెక్టర్‌కు, తహశీల్దార్‌లకు వినతినందించిన అఖిల గాండ్ల తెలికులస్థులు, బిసీ కులాల నాయకులు**

*భూపాలపల్లి/కాటారం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త*

ప్రస్తుతం జరుగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలతో ఓ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 'రెడ్డి గాండ్ల' కులస్తులను పోటీకి బీసీలుగా



అనర్హులుగా ప్రకటించాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు, బీసీ ఐక్యవేదిక కాటారం సబ్ డివిజన్ నాయకులు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, మహదేవపూర్ తహశీల్దార్ రామారావులకు వినతిపత్రాలను అందజేశారు. ఓ రెడ్డి ఉప కులానికి చెందిన 'రెడ్డిగాండ్ల' వారు మా బతుకు చిత్రంపై ఉక్కుపాదం మోపి సమాజంలో రెడ్డిగా గౌరవం పొందుతూ ఉద్యోగ, విద్య, ఉపాధి, రాజకీయ పర రిజర్వేషన్‌లలో బీసీలమని చెప్పుకుంటూ వారికున్న పలుకుబడితో రాజకీయ నాయకుల



అండదండలతో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందుతూ మాతో పాటు మొత్తం బీసీ సమాజానికి తీరని అన్యాయం చేస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని చింతకాని కొన్ని దశాబ్దాలుగా నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మాకు గాని రెడ్డిగాండ్ల కులస్థులకు గాని ఎలాంటి సంబంధాలు లేవని తెలియపరిచారు. రెడ్డిగాండ్ల వారు నిజమైన గాండ్ల కులస్తులు కారని తెలిపారు. ప్రభుత్వ గెజిట్(బిసి-బి-6)లో లేని రెడ్డిగాండ్ల వారు ఈమధ్య ఈడబ్ల్యుసీ ద్వారా కూడా ఉద్యోగాలు పొందారన్నారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి రెడ్డి కులానికి చెందిన వెబ్‌సైట్‌ని చూసినా దాని ఉపకులాల జాబితాలో 'రెడ్డిగాండ్ల' ఉంటుందని తెలిపారు. రాజకీయ లబ్ధికోసం తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో అనేక పదవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 2.8.2010లో జిఓ. నెం. 321/సి2 2027/7 జస్టిస్ దాల్వ సుబ్రహ్మణ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ మరియు ఎన్‌సిబిసి అడ్వైస్ నెం. ఏపి 60/2002 ప్రకారం రెడ్డిగాండ్ల వారు బీసీలు కాదని గతంలో ప్రభుత్వం, అన్ని శాఖల అధికారులు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అంతేగాకుండా వారికి బిసి కుల ధృవీకరణ పత్రాలు కూడా ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారి పలుకుబడితో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొంది బీసీలు కాని బీసీలుగా చెలామణి అవుతున్నారన్నారు. దాని ద్వారా బీసీలందరికీ తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అంతేగాకుండా రెడ్డికులానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను చూసినట్లయితే దాని ఉపకులాల జాబితాలో క్రమ సంఖ్య ఇరవైగా 'రెడ్డిగాండ్ల' అని ఉంటుందన్నారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి ప్రస్తుతం జరుగబోతున్న స్థానిక సంస్థలలో వారిని బీసీలుగా అనర్హులుగా ప్రకటించి, గతంలో వారు పొందిన తప్పుడు కుల ధృవీకరణ పత్రాలన్నింటిని రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. వినతిని అందించిన వారిలో కాటారం డివిజన్ అఖిల గాండ్ల తెలికుల అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు, గౌరవ అధ్యక్షులు నిడిగొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జక్కం సురేష్, సర్వ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లి మహేష్, కార్యదర్శులు నిడిగొండ చెన్నకేశవ్, పిల్‌మరి సంపత్, కార్యవర్గ సభ్యులు నిడిగొండ రాజు, శ్రవణ్, కాటారం బీసీ ఐక్యవేదిక నాయకులు సముద్రాల తిరుపతి, తడకల జగదీష్, గద్దం స్వామి, తన్నీరు రాఘవేంద్ర, అడప మల్లయ్య, గుజ్జేటి శ్రీనివాస్, కడార్ల రాజబాపు, దహగం సంతోష్, రెబ్బ ప్రదీప్, తిప్పరి రవి, చెన్నూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం డిపిఓగా మోతిసింగ్

*కాటారం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త*

కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయ నూతన డిపిఓగా మోతిసింగ్ బాధ్యతలు చేపట్టారు. కాగా కాటారం సబ్ డివిజన్ తహశీల్దార్‌లు, నాయబ్ తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది డిపిఓ. మోతిసింగ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో తహశీల్దార్‌లు ఏ.నాగరాజు, రామారావు, శ్రీనివాస్, అనిల్, రామ్మోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎలక్షన్లను ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి : కలెక్టర్

**తుర్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకై తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికనందు ప్రొసిడింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణక ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్కరు కూడా మినహాయింపు ఇవ్వబడదు అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందేనని అన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని శిక్షణ కార్యక్రమంకు హాజరుకాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ ఎలక్షన్లలో నిర్వహణలో ఎలాంటి తప్పులు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఏమైనా సందేహాలు



ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి, జిల్లా పశు వైద్యాధికారి పి జానయ్య, తహసిల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల ఎన్నికల ట్రైనర్స్ అశోక్, నాగిరెడ్డి, ప్రొసిడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

**ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ధీమావ్యక్తం చేశారు. సోమవారం కొలనుపాక గ్రామంలో మండల బిజెపి కార్యకర్తల తో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మోడీ పాలనలో దేశరక్షణ, దేశఆర్థిక అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లోని సిసిరోడ్లు, వీధిలైట్లు, స్మశానవాటికలు, అంగన్వాడి కేంద్రాలు, రైతుల కోసం ఎరువులు, విత్తనాలు సబ్సిడీ తో పాటు కిసాన్ యోజన పథకం తోపంట పెట్టుబడి సాయం అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని బిజెపి స్వతంత్రంగానే పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల



పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్ శేషత్వ అమరేందర్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరిల్ల లక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు రాఘవేంద్ర ఉపాధ్యక్షులు మాసపేట రాజు, కంతి రవి, సుధగాని సురేష్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరాల శంకర్, మహిళామోర్చా మండల అధ్యక్షులు అర్చన, నాయకులు తీరాల నరసింహులు, పారుపల్లి కృష్ణహరి, బైరి మహేందర్ గౌడ్, మిట్టపల్లి భాస్కర్ గౌడ్, ములుగు రాజు, తండా ప్రశాంత్, మైదం రాంప్రసాద్, గడ్డం సందీప్, శ్యామల శ్రీకాంత్, క్రిష్ణ, గాదె వాసు, గిరిబోయిన పరశురాములు, కోల సందీప్ జూకంటి స్వామి, శివ, తతలు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వినతి

**గ్రామ చరిత్రలోనే రిజర్వేషన్ రాకపోవడంపై అసంతృప్తి**

**రాజాపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**





వివిధ కులాల వారికి రిజర్వేషన్లు రాగా 12 మంది సర్పంచులు గ్రామాన్ని పాలించగా గ్రామచరిత్రలో ఎస్సీలకు రిజర్వేషన్ ఇప్పటివరకు రాకపోవడంతో తమ బాధను తెలియజేస్తూ ఎస్సీలు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. రాజాపేట మండలంలోని పాముకుట గ్రామంలో సర్పంచ్ ఎన్నికకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గ్రామస్తులు మొదటగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, తర్వాత రాజపేటలోని తాసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో నాగవేణిలకు, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూగ్రామంలో 1670 ఓట్లు ఉండగా ఎస్సీలకు 321 లో ఉన్నాయని, మూడు వార్డులలో ఎస్సీలు ఉన్నారని అన్నారు. ఆరుసార్లు ఓసి, ఆరుసార్లు బీసీ, ఎస్టీ రిజర్వేషన్ కల్పించారని ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసనతెలిపి రాజ్యాంగం కల్పించిన హక్కును కాల రాస్తున్నారని జిల్లా అధికారులు స్పందించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటాపురం అశోక్, జంగా అంబేద్కర్, దుబ్బాస్ రామచంద్రం, వెంకటాపురం సరోజినీ ప్రకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. గతంలో కూడా ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలంటూ వినతి పత్రాలు అందజేసిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**ఎంపీడీవో ఇందిరా**

**మోటకొండూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



మోటకొండూర్ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని ఎంపీడీవో ఇందిరా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మార్సీ భవనంలో ఎంపిటీ సీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ పై ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్రకీలకమని అన్నారు. ఎన్నికల నిర్వహణపై పలు సలహాలను, సూచనలను చేశారు. ఎన్నికలు బ్యాలెట్‌బాక్సులు, బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని తెలిపారు. పోలింగ్ బూత్ లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, అధికారులు హేమంత్‌కుమార్, శ్రావణ్, ఎంపీఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ యశోద, పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా పంచాయతీ అధికారి**

**ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



జడ్పిటిసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ సి.ఈ.ఓ. విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. పోలింగ్ రోజు పీవోలు, ఏపీవోలు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో ప్రతి అంశాన్ని శ్రద్ధగా తెలుసుకోవాలని, పోలింగ్ ముందు రోజు మరియు పోలింగ్ రోజు ఇవ్వబడే ఫారాలు, నివేదికలు సక్రమంగా పూరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. స్థానికసంస్థల ఎన్నికలు కావడంతో ప్రతి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ రోజు కిట్‌ను జాగ్రత్తగా సరిచూసుకోవాలని సూచిస్తూ, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయులు, జడ్పిటిసీ ఆర్.ఓ. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి, ఎమ్.పి.డీ.ఓ. సత్య ఆంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం. తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఆర్వోలు కరుణాకర్‌రెడ్డి, విజయ్, శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పరమశివుడికి ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి క్షేత్ర ఆధీనంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి, ఇతర అర్చక బృందం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆలయంలోని స్పటికలింగం కు అభిషేక పూజలు ప్రత్యేక అలంకరణ మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ప్రధానాలయం శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో మూలవరులకు ప్రత్యేక పూజలు జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన వారికి సన్మానం

**రాజాపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కులస్తులు పెంట రమేష్ కుమార్తె పెంట శ్రావణి, ఎక్కులదేవి బాలకృష్ణ కుమార్తె ప్రసన్న భారతిలు ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా సోమవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. భక్త మార్కండేయ ఆలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వారికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిన్న వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు బీరు సదానందం, ఆడెపు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బీరు బాలకిషన్, తాడేపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయి కృష్ణ, సహాయ కార్యదర్శి బల్ల కృష్ణమూర్తి, గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ, సభ్యులు పుట్టబత్తిని వెంకటేశం, పెంట రమేష్, స్వర్గం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. పాముకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మామిడిగళ్ళ జాన్ బాబు కూడా శాలువలతో సత్కరించి అభినందించారు.

## బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలి

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, తీవ్ర వ్యతిరేకత వచ్చిందని జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ రత్నవరం గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. రత్నవరం గ్రామంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వ్యతిరేకతను పార్టీశ్రేణులు ఉపయోగించుకోవాలని ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఖర్చుపెట్టిన బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారత రాష్ట్ర సమితిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామం.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్

*తిరుమలగిరి అక్టోబర్ 6 ప్రభాతవార్త.*

42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సొజు చామంతి నరేష్ అన్నారు. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో ఆమె



మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధించుకున్నామని ఆమె తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని ఆమె చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈనెల 8న హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు బిసిలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె తెలిపారు

# మందుల సంఘానికి సంబంధించిన స్మశాన వాటికకు వసతులు కల్పించండి

## సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు...

*సూర్యాపేట టౌన్, అక్టోబర్,06, ప్రభాతవార్త:*

22వ వార్డు మందుల వాడ సంఘానికి సంబంధించిన జమున నగర్ లో స్మశాన వాటికకు వసతులు కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆఫీసు



నందు కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి కి సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరడం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మందుల సంఘానికి జమున నగర్ లో స్మశాన వాటిక భూమిని మంజూరు చేసినప్పటికీ వసతులు మాత్రం కల్పించకపోవడంతో ఆ యొక్క భూమిలో చెట్లు పెరిగి క్రిమి కీటకాలు పాములతో నిండి ఉన్నందున అక్కడికి వెళ్లాలంటే భయపడుతున్నారు. కావున అక్కడ చుట్టూ పారి గోడ నిర్మించి ఒక గేట్ ఏర్పాటు చేయాలని, మరియు నీటి వసతి కోసం బోర్ వేయించి కరెంటు మీటర్ బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కార్యదర్శి పెంద్ర కృష్ణ, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి పాషా, మహిళా సంఘం నాయకురాలు దేశ గని హేమలత, పెంద్ర చిన్న, గూడేలి శివ, పెంద్ర ప్రమోద్ పాల్గొన్నారు.

# సహజ కాన్పు కోసం గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 06(ప్రభాత వార్త)*

అర్వపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళ వ్యాయామం చేయాలని, పిల్లలకు బలవర్ధకంగా ఉండాలంటే మంచి ఏ రకాల పౌష్టిక ఆహారం తీసుకోవాలో అదే విధంగా సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనం గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే వారికి అందే లబ్ధి గురించి వివరించడం జరిగింది, క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ సూపర్ వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, పాల్గొన్నారు



# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నాగారం అక్టోబర్ 6 ప్రభాత వార్త.*

సీజనల్ వ్యాదులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైధ్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు అన్నారు. నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగారం ఎక్స్ రోడ్డు వద్ద ప్రజలకు సీజనల్ వ్యాదులపై కళా బందం ద్వారా



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వర్ష కాలంలో ఇంటి పరిసరాలలో నీటి నిల్వాలు లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందుతాయని అవి కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, బోధ వ్యాధి, మెదడు వాపు వ్యాధి వంటి వ్యాదులు సోకుతాయన్నారు. ఈ వ్యాదులు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చేందుతాయన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహారం పదార్థాలు, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉందన్నారు. అనంతరం దోమల వల్ల, కలుషితమైన ఆహారం, నీళ్ల ద్వారా వచ్చే వ్యాదులు, సోకకుండా!!తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కళాకారులు తమ ఆట, పాట ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ ఎం.విమలమ్మ, సూపర్ వైజర్ రామచంద్రు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై వారోత్సవాలు నిర్వహించాలి.

*తుంగతుర్తి . అక్టోబర్ 6. ప్రభాత వా*

స్తమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసిల్దార్ దయానందం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన నిర్వహించి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై వారం రోజులుగా గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు . ఈ వారోత్స వాల్లో ప్రజలకు సమాచార హక్కు చట్టం ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



**సూర్యాపేట వార్త**

# పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

*తుంగతుర్తి . అక్టోబర్ 6. ప్రభాతవా*

ప్తరిసరాల పరిశుభ్రత, సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని తెలంగాణ సాంస్కృతిక సేన. తుంగతుర్తి మండలం పరిధిలోని బండారామారం గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల



అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం కళాబృందం మండలంలోని అన్ని గ్రామాలలో ఆవాస ప్రాంతాలను పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పైన కళా ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని లేనిపక్షంలో సీజన్ వ్యాధులు ప్రబలే ఆకాశం ఉందని అన్నారు. కళాబృందం ఆటపాటలతో సీజన్ వాదులపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని అన్నారుగంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై చైతన్య పరిచే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా .ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్షి ౖ,ములకలపల్లి మల్లమ్మ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి అక్టోబర్ 6 ప్రభాతవార్త*

మాజీ మంత్రి కీర్తిశేషులు రామిరెడ్డి దామోదరరెడ్డి నివాసంలో ఆయన ఆయన కుమారుడు సరోత్తం రెడ్డిని పరామర్శించారు అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి నాయకులు రాము గౌడ్, జిల్లా సాంసృతిక మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఐఎంను ఆదరించి, ఆశీర్వదించండి

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎంను ఆదరించి, ఆశీర్వదించాలని ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి యాసర్ అర్పాత్ కోరారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని ఎంఐఎం పోటీ చేయబోతుందని తెలిపారు. ఆదివారం పెద్దపల్లిలోని మహమ్మద్ బేగ్ నివాసంలో జిల్లా స్థాయి పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసర్ అర్పాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మీర్జా సలీం బేగ్ మాట్లాడారు. జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలంటే, దళిత, ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిల్‌కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్ని పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత, బిసి, ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీని ఆదరించి గెలిపిస్తే చొరవ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మొగల్పురా ప్రాంతంలో ఎంఐఎం పార్టీ పట్టణ శాఖ కార్యాలయాన్ని కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్, ఎంఐఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, అడ్వకేట్ నాయకులు ఉమేర్, కలీం, శోభి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తిని చాటిన ట్రాఫిక్ పోలీస్

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



ట్రాఫిక్ పోలీస్ అంటే కేవలం ట్రాఫిక్ నియంత్రించడమే కాకుండా సేవా చేస్తామని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ సిరికొండ అనిల్ నిరూపించారు. పెద్దపల్లి!!మంథని వెళ్లే ప్రధాన రహదారి రైల్వే ఫ్లై ఓవర్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెద్ద గోయి ఏర్పడిరది. నిత్యం పోలీస్ డ్యూటీ చేసే అనిల్ వాహనదారుల ఇక్కట్లను చూసి తానే స్వయంగా పార తీసుకువచ్చి అందులో మట్టి పోసి గుంతను పూడ్చి వేశారు. గుంత పూడ్చిన అనిల్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## న్యూఇండియా పార్టీకి షోకాజ్ నోటీస్ జారీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):

న్యూ ఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 202122, 202223, 202324 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిరదన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరాలకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరేటర్, అనలిస్ట్ పోస్ట్‌లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళాలో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ ఆదివరాహ స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి చంద్రయ్య

మైటెంక్లయినకాలనీ, (ప్రభాతవార్త):





శ్రీ ఆదివరాహ స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులు గొర్రెపాటి ధనలక్ష్మి ఎన్నికయ్యారు. శాంతినికేతన్ పాఠశాలలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎన్నిక జరిగింది. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా ఆవిడపు రవి, కోశాధికారిగా చొప్పరి తిరుపతి, డైరెక్టర్లుగా కుంట వెంకటేశం, పడాల సతీష్, తిప్పర్తి రజిత, ఆకుల శ్రీనివాస్, డాక్టర్ భోజనపల్లి లక్ష్మణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ సొసైటీ సభ్యులలో సేవాభావం, పొదుపు అలవాటును పెంపొందించడానికి, సభ్యులు ఒకరికొకరు సహకారం అందించుకోవడానికి, ఎవరైనా ఒక సభ్యునికి ఏదైనా ఆపద సంభవించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక, నైతిక మద్దతు తెలపడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడిరదని తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది సభ్యులున్నారు.

## సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి యూనియన్



గోదావరిఖని, (ప్రభాతవార్త):

సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి అని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. యూనియన్ బలోపేతానికి మెంబర్ షిప్‌ను అధిక సంఖ్యలో చేయాలని కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1ఎ ఇంక్లయిన్‌లో ఎఐటియుసి యూనియన్ మెంబర్ షిప్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో ఎఐటియుసి కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా అనేక మంది యూనియన్ నాయకులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా అనేక పోరాటాలు చేసి కార్మికులకు హక్కులు సాధించి పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అధికారిక పదవులు లేకున్నా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల అండతో పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఎఐటియుసికి ఉందని ఆయన తెలిపారు. సింగరేణిలో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా ఏడవ సారి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ఎనిమిది దశాబ్దాలుగా కార్మిక వర్గం ఇచ్చిన సభ్యత్వంతో యూనియన్‌ను బలోపేతం చేయడం జరుగుతుందని, కార్మిక వర్గం ఎఐటియుసికి అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, కొరిమి శ్రావణ్ కుమార్, సమ్మయ్య, నగేష్, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి 2 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):




రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మంది పట్టుబడినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు తెలిపారు. సోమవారం వీరిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరిచారనిట్లు తెలిపారు. ఇందులో 10 మందికి మొత్తం రూ.20వేల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ 2వ సారి పట్టుబడిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించగా, కరీంనగర్ జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## న్యాయవాదిపై దాడిని నిరసిస్తూఖనిలో న్యాయవాదుల ధర్నా



గోదావరిఖని, (ప్రభాతవార్త):

గోదావరిఖనికి చెందిన న్యాయవాది గుళ్ళ రమేష్‌పై కొంత మంది దాడి చేయటాన్ని నిరసిస్తూ సోమవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కోర్టు నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, సంయుక్త కార్యదర్శి ముచకుర్తి కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు వంగ శంకర్, కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావు, మేడ చక్రపాణి, చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, గోశిక ప్రకాష్, కోసన శ్రీనివాస్, వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్, అవినాష్, వెంకటేష్, సుజాత, రేష్మ, తిలక్ తదితరులున్నారు.

## పల్లెల్లో ఎన్నికల సందడి

కాల్వ శ్రీరాంపూర్ (ప్రభాతవార్త)

మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది ఈనెల 8న కోర్టులో ఎలా వస్తుందని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి కి వేసే నాయకులు అప్పుడే ఎన్నికలకు తయారవుతున్నారు వారి వారికి ఉన్న పరిచయాలు పలుకుబడి చూపిస్తూ గ్రామాలలోని ప్రజలతో మమేకమై చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మాట్లాడుతున్నారు గ్రామాలలో ఉన్న ముఖ్య కూడలిలో అందరితో మాట్లాడుతూ రాత్రి వేళల్లో విందులు వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు ఓట్ల కోసం ఆశావాకులు నానా తంటాలు పడుతూ ఓటరు నాడీ గెలుచుకొని వారితో మాట్లాడుతూ రాజకీయ చతురుతతో నానా హాయ్ రానా చేస్తున్నారు గ్రామాలలోని మహిళలను మచ్చిక చేసుకుని వారి ఓట్ల అడుగుతున్నారు రిజర్వేషన్లు ఇంకా కొలికి రాకముందే ఆశావాహులు ఇంత చేస్తున్నారంటే రిజర్వేషన్లు పోటీ చేసే వారికి అనుకూలంగా వస్తే ఇంకా ఎంత రసవతారంగా ఉంటుందో ఎదురు చూడాలి మరి

## వృత్తి శిక్షణా తరగతులకు దరఖాస్తు ఆహ్వానం

గోదావరిఖని, (ప్రభాతవార్త):

సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. వివిధ వృత్తి శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆర్జీ 1లోని అన్ని గనుల సంక్షేమాధికారి కార్యాలయాలు, వివిధ డిపార్ట్‌మెంట్స్, జిఎం ఆఫీస్, సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తు ఫారాల కోసం సంప్రదించాలన్నారు. పూరించిన దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్, సర్టిఫికేట్స్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈ నెల 15లోగా ఆర్జీ 1 సింగరేణి సేవా సమితి కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని సూచించారు.

## మద్దులపల్లి లో ప్రత్యేక వైద్య శిబిరం

కామేపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన సోమవారం తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేస్తారని, ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు కూడా చేస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్న ప్రజలు

## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి కాంగ్రెస్ మోసాలను ఇంటింటికి వివరించాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**గోదావరిఖని, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండంలోని ఎవి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ అంతర్గాం మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే... కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డు మీదికు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అంతర్గాంను మండలంగా, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి, అంతర్గాం మండలాల రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసింది కెసిఆర్ అని గుర్తు చేశారు. లిస్టు ద్వారా 27 ఎల్, 17 ఎల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే ఆలోచన కెసిఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి అని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, గోపు అయులయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ కార్పొరేటర్ కౌశిక లత, కోల సంతోష్ గౌడ్, మట్ట లక్ష్మి, బండారి ప్రవీణ్, ధరణి రాజేష్, కొలిపాక మధుకర్ రెడ్డి, ధర్మాజీ కృష్ణ, సందెల మల్లయ్య, కొల్లూరి సతీష్, రాములు, రమణ రెడ్డి, జెవి.రాజు, పర్లపల్లి రవి, నిమ్మరాజుల రవి, తుంగపిండి సతీష్, ఎలుక కొంరయ్య, సరన్

# అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్‌టియు ధర్నా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల కనీస వేతనాలను రూ.26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం ఎన్టీపీసీ ఏరియాలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ప్రజలకు సేవలు అందజేస్తున్న కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికులకు అనేక సంవత్సరాలు నుండి వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు సూచించిన లెక్క చేయకుండా ప్రభుత్వాలు ఈ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సింగరేణితో సహా అన్ని రంగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు !!నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయకుండా కార్పొరేట్లకు తాబేదారులుగా మారి 10 గంటల నుండి 12 గంటల వరకు కార్మిక వర్గంపై పని భారం మోపుతున్నారని అన్నారు. ఈ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఇతర చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు. !!కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, నాయకులు ఐ.రాజేశం, ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, పుట్టపాక స్వామి, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, దుర్గం రవీందర్, ఎస్.రవి, జి.కుమార్, డి.నర్సయ్య తదితరులున్నారు.

## ఎన్‌సిడి న్యూ యాప్‌పై ఎంఎల్‌హెచ్‌పిలకు అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌లకు తెలంగాణ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం యాప్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమంను, ఎన్‌సిడి (అసంక్రామిక వ్యాధులు) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అన్నారు. ఈ శిక్షణలో ఎన్‌సిడీ స్క్రీనింగ్ నిర్వహించినప్పుడు కేసుల వివరాల నమోదు, పరీక్షల వివరాలు , చికిత్స, రెఫరల్ వివరాలు, ఫాలో అప్ చేసిన వివరాలు ఇందులో నమోదు చేస్తారని అన్నారు. జాతీయ అసంక్రామిక వ్యాధుల నివారణ కార్యక్రమంలో 12 రకాల ప్రోగ్రాంలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఎన్‌సిడి జిల్లా కోఆర్డినేటర్‌లు ఎ.మధుసూదన్, టి.రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహీందర్, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## అక్టోబర్ నెలాఖరు వరకు యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి :కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**




వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండిరగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన ఏవో భాస్కర్.



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కంకినల్లి సోకిందాన్ని తెలిపారు కంకి నల్లి నివారణకు స్పైరో మెసిఫిన్ (ఒబెరాన్ )అనే మందు లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్ కలిపి పిచికారి చేయాలి అన్నారు పంట చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు మరింత వ్యవసాయ సమాచారము కొరకు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు



## విద్యార్థి..ఉపాధ్యాయురాలు..ఓ పాఠశాల

**ఏన్కూరు,అక్టోబర్ 06, ప్రభాత వార్త :**



పాఠశాలలో ఒకే ఒక విద్యార్థికి మాత్రమే పాఠాలు బోధిస్తున్నారు. ఖమ్మం జిల్లా ఏ న్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది.అందులో ఒక టీచర్ ఉన్నారు.అదేమీ వింత కాదు..కానీ విద్యార్థి కూడా ఒక్క రే ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న చాలామంది ఆశ్చర్యపోతున్నారు.ఒకే విద్యా ర్థితో స్కూల్ నడుస్తుందా అంటూ నోరేళ్ల బెడుతున్నారు.అవును ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఒకే విద్యార్థికి విద్యాబోధన కొనసాగుతుంది.ప్రభుత్వ పాఠశాల కు మాత్రం ఒకే ఒక విద్యార్థి రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.ఐదవ తరగతి చదువు తున్న బాణాల మహేష్ ఒక్కడే ఉండటం విశేషం.ఒకప్పుడు విద్యార్థులతో కలకల లాడిన పాఠశాల నేడు విద్యార్థులు లేక కళా హీనమైపోతుంది.ఆ గ్రామంలోని విద్యా ర్థుల తల్లిదండ్రులు సంక్షేమ గురుకులాల వైపు మొగ్గు చూపడం వలన రానురాను విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వస్తుంది.2024 అక్టోబర్ నెలలో సాదఖున్(ఎస్ జీ టీ) ఉపాధ్యాయురాలు బదిలీపై వచ్చింది.ఆ సమయంలో ఆ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు ఉండగా..ఈ ఏడాది జూన్ లో ఒకరు,జూలైలో మరొకరు గురుకుల పా ఠశాలలకు వెళ్లడం వలన ప్రస్తుతం ఒక విద్యార్థి మాత్రమే ఉన్నాడు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కందుల

**ఓదెల, ప్రభాతవార్త:**



హైదరాబాదు లోని హిమాయత్ నగర్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సమావేశం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించినారు రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ తో పాటు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి గౌడ్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ చర్లపల్లి సురేష్ గౌడ్ ,బిక్షపతి గౌడ్ లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని కందుల పల్లెకు చెందిన కందుల సదాశివును నియమించి వారికి నియామక పత్రాన్ని అందజేశారు జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సదాశివు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా, బీసీ హక్కుల కోసం, విద్యలో, ఉద్యోగాల్లో, చట్టసభల్లో ఇలా అన్ని రంగాల్లో న్యాయంగా బీసీలకు దక్కాల్సి నటువంటి హక్కుల కోసం నా శాయ శక్తులా పోరాడతానని బీసీల కోసం అనుకున్న లక్ష్యం చేరేంతవరకు వెనకడుగు వేసేది లేదని నాపై నమ్మకం ఉంచి నాకు బీసీ హక్కుల కొరకై నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకు న్నటు వంటి నరేందర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీహరి గౌడ్, చర్లపల్లి సురేష్ గౌడ్, బిక్షపతి గౌడ్

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖనే కుదిపేస్తున్న డిప్యూటేషన్లు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖనే కుదిపేస్తున్న డిప్యూటేషన్లు**

**సమయపాలన పాటించని సిబ్బంది**

**వైద్యుల సేవల కోసం నిరీక్షించిన రోగులు**

**నెల రోజులుగా టీ హబ్ లో నిలిచిన థైరాయిడ్ పరీక్షలు**

**మిషన్ మొరాయింపుతో నిలిచిన సి బి పి పరీక్షలు**

**ఆసుపత్రుల నిర్వహణకు అడ్రస్ లేని నిధులు**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడ సమస్యలు అక్కడే**

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిధులు స్వాహా**

**కుడి చేత్తో ఇచ్చినట్లే ఇచ్చి..ఎడమ చేత్తో లాగేసారు**

**వెనక్కి వెళ్లిన కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు**

**ఆరోగ్య కేంద్రాల్లో కరువైన మౌలిక సదుపాయాలు**

**అసౌకర్యాలకు గురవుతున్న రోగులు**

**ఏళ్ల తరబడి కొన్ని పిహెచ్ సి లో భర్తకి నోచుకోని ఖాళీలు**

**డుమ్మాలు కొట్టే సిబ్బందిపై ఏ మేరకు కొరడా జలపిస్తారో వేచి చూడాల్సిందే**

**ఒకే అధికారికి రెండు, మూడు ఆస్పత్రుల నిర్వహణ బాధ్యతలు**

**గాడి తప్పుతున్న పరిపాలన వ్యవస్థ**

**ప్రభాతవార్త బృందం చేసిన ఫోకస్ లో ఆసక్తికరమైన విషయాలు వెల్లడి**

*భువనగిరి ,అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఒకవైపు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే మహోన్నత లక్ష్యంతో అనేక మార్గదర్శకాలకు శ్రీకారం చుడుతున్న నేటికీ కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది మొక్కుబడిగా విధులకు హాజరవుతుండడంతో రోగులు తీవ్ర అసౌక్యారానికి గురవుతున్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కొనసాగుతున్న డిప్యూటేషన్ల వ్యవహారాలు సర్వాత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి .అనుభవజ్ఞులు, స్థానిక పరిచయం ఉన్న సిబ్బందిని పక్కకు పెట్టి సిఫార్సు ఆధారంగా వచ్చిన వారికే డిప్యూటేషన్ల పేరుతో జరిగే బదిలీలల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఫలితంగా పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ప్రస్తుతం వైరల్ ఫీవర్ జబ్బులతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలను గురవుతున్న తరుణంలో జిల్లా కేంద్రంలోని టీ హబ్ లో థైరాయిడ్ పరీక్షలు నిలిచిపోయాయి. మిషన్ మొరాయింపుతో సిబిపి పరీక్షలు సైతం నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండల కేంద్రంలో సుమారుగా 35 కోట్లతో నిర్మించ తలపెట్టిన 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం సైతం నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయింది. రోగుల సంఖ్యకు అనుగుణంగా వసతి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు

**ప్రభాతవార్త బృందం జరిపిన ఫోకస్ లో పలు ఆసక్తికరమైన వివరాలు వెల్లడి..**

ప్రస్తుతం గ్రామాల్లో వైరల్ ఫీవర్ పంజా విసురుతున్న తరుణంలో ప్రజలకు మెరుగైన సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎలా అందుతున్నాయోనన్న వివరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 లోపు యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాల్లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విజిట్ చేయడం జరిగింది.

**ఆలస్యంగా సిబ్బంది విధుల్లో కి..**

ప్రభాతవార్త బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విసిట్ చేసిన సందర్భంగా కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఆలస్యంగా విధులకు వస్తున్నట్లు కనిపించింది. మరి కొంతమంది పరిస్థితి గమనించి ఈరోజు రావడం లేదంటూ సెలవు పెట్టినట్లు ఉన్న సిబ్బందిచే చెప్పించిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఆలేరు సిహెచ్ సి హాస్పిటల్ లో వైద్యాధికారులు సిబ్బంది ఆలస్యంగా విధుల్లో చేరారు. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్యాధికారి ప్రవీణ్ నిర్దేశించిన సమయానికి ఆసుపత్రికి చేరుకొని రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు కనిపించింది. ఈ పిహెచ్ సి పరిధిలో 8 సబ్ సెంటర్లు ఉండగా రెగ్యులర్ ఏఎన్ఎం ఒక్కరు కూడా లేకుండా పోవడంతో సెకండ్ ఏఎన్ఎంలతోనే వీధిలో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొన్నది ఈ పరిస్థితి దశాబ్ద కాలంగా కొనసాగుతుంది. అయినా వీటిని భర్తీ చేయడానికి సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని రోగులనుంచి విమర్శలు వెలబడుతున్నాయి. గతంలో 24 గంటలు వైద్య సేవలు అందించే ఈ పిహెచ్ సి ని సాధారణ ఆసుపత్రిగా మార్చడం పట్ల స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. జిల్లాలోనే అత్యధిక గ్రామపంచాయతీలు కలిగిన వలిగొండ మండల కేంద్రంలో కొనసాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారు లేకపోవడంతో డిప్యూటేషన్ల పై వచ్చి రోగులకు సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. అదే ఆలేరు, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూరు ,బొమ్మలరామారం, చౌటుప్పల్ ,రామన్నపేట, మోట కొండూరు తదితర ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యాధికారులు ఆలస్యంగా విధులకు హాజరవుతున్నట్లు కనిపించింది . చౌటుప్పల్ సిహెచ్ సి ఆసుపత్రిలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించే అధికారి 2 ,3 ఆసుపత్రులకు ఇంచార్జి అధికారిగా కొనసాగుతుండడంతో సిబ్బంది మెరుగైన సేవలు అందించడం లేదని పలువురు రోగులు ప్రభాతవార్తతో వాపోయారు .

**సమయపాలన పాటించని సిబ్బంది రోగులకు తప్పని కష్టాలు..**

ప్రభాతవార్త బృందం చేసిన పరిశీలనలో, చాలా ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది హాజరు రికార్డులు బాగా కదిలించాయి.రోగులు క్యూలో నిలబడి వేచిచూస్తూ అలసిపోతున్నారు. మహిళా, శిశు వైద్య సేవల కోసం వచ్చిన వారు డాక్టర్ రాలేదని, స్టాఫ్ నర్స్ డ్యూటీ లో లేదని అంటూ తిరిగి వెళ్లిపోయే పరిస్థితి కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్నది.

**ఆసుపత్రుల నిర్వహణకు అడ్రస్ లేని నిధులు..**

ప్రతి సంవత్సరం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి కోట్ల రూపాయలు ఆరోగ్య మౌలిక సదుపాయాల కోసం కేటాయించబడతాయి. కానీ యాదాద్రి జిల్లాల మాత్రం గత రెండేళ్లుగా ఆసుపత్రుల నిర్వహణకు విడుదల కావాల్సిన నిధులు విడుదల జరగడం లేదు . దీంతో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిహెచ్ సిల నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది.

**ఆసుపత్రుల్లో కరవైన మౌలిక సదుపాయాల .**

.కొన్ని పిహెచ్‌సీలలో మౌలిక సదుపాయాలు నామమాత్రంగానే ఉన్నాయి. ఎయిర్ కండీషనర్లు చెడిపోయి, ల్యాబ్ పరికరాలు పని చేయకపోవడం, చెడిపోయిన విద్యుత్ పరకరాలు సకాలంలో మరమ్మతులు నోచుకోక పోతుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు . జిల్లా కలెక్టర్ ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ కాన్పులను చేసుకునేలా గర్భిణీలను ప్రోత్సహించాలని ప్రత్యేకత సాధించిన అందుకు అనువైన వాతావరణం కల్పించడానికి నిధుల కొరత వేటాడుతుండడంతో ఆశించిన ఫలితాలు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజల పొందడానికి తీవ్ర అసౌకర్యం గురవుతున్నారు .

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిధులు స్వాహా!...**

ప్రభుత్వం"ఆయుష్మాన్ భారత్ – ఆరోగ్య మందిర్" యోజన కింద ప్రతి ఆయుష్మాన్ భవన్ మందిర్ యూ రూ.15 నుంచి 25 వేల వరకు నిధులు కేటాయించింది. కానీ ఆ నిధుల వినియోగంపై సరిగ్గా సమీక్షలు జరగడం లేదు.

కుడి చేతితో ఇచ్చి ఎడమచేత్తో లాగేసుకున్నారు..

ఆస్పత్రిలో నిర్వహణకు ప్రభుత్వం ఆన్ టైడ్ నిధులను గత రెండేళ్లుగా ప్రభుత్వం నిలిపివేసింది. గత మార్చి మొదటి వారంలో ప్రభుత్వం కుడిచేత్తో ఇచ్చిన నిధులు ఎడమచేత్తో తిరిగి లాగేసుకున్న పరిస్థితి జిల్లాలో దాపురించింది . ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో, అభివృద్ధి నిధులురిజెక్ట్ కావడం లేదా తిరిగి వెళ్ళిపోవడం సాధారణమైంది.




ఏళ్ల తరబడి భర్తీ కాని పోస్టులు ..

జిల్లాలో 21 పిహెచ్‌సీలు, ఇందులో 10 24 గంటల వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , నాలుగు బస్తి దావఖానాలు, 143 సబ్ సెంటర్లు, మూడు సిహెచ్ సి ఆసుపత్రిలు, ఒక మెడికల్, కాలేజీ ఒక ఏరియా ఆసుపత్రిజిల్లాలోకొనసాగుతున్నాయి.

వెనక్కి వెళ్లిన కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు

202425 ఆర్థిక సంవత్సరంలో, యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించిన ఆరోగ్య మౌలిక సదుపాయ నిధుల కింద 43 లక్షల 87వేల550 విడుదల అయితే అందులో కేవలం 50 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసుకునేలా వెసులుబాటు ఇచ్చి యాదాద్రి భువనగిరి జిల్లాలో 21,93,779 రూపాయలను కేటాయించింది . వచ్చిన నిధులు వారం రోజులు తిరగకముందే ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని తిరిగి లాగేసుకోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొన్న మౌలిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా మిగిలిపోయాయి.

**క్రమశిక్షణా చర్యల కోసం ఎదురుచూపులు**





కలెక్టర్, జిల్లా వైద్యాధికారి స్థాయిలో పలు సార్లు హెచ్చరికలు ఉన్నప్పటికీ, సిబ్బంది సమయపాలనపై కఠిన చర్యలు కనిపించడం లేదు. దీంతో రోగులు కొంత ఇబ్బంది కరిగాక తప్పడం లేదు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవల నాణ్యతపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది.వైద్యులు సమయానికి వస్తే చాలు, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళాల్సిన అవసరం ఉండదని పలువురు రోగులు వాపోతున్నారు.ప్రభాతవార్త బృందం చేసిన ఈ పరిశోధన జిల్లా ఆరోగ్య వ్యవస్థలోని లోపాలను బయ టపెట్టింది. ప్రభుత్వం నిధులు కేటాయించినా, సిబ్బంది నిరక్ష్యం – డిప్యూటేషన్ సంస్కృతి , పరిపాలన లోపాలు కొట్టొచ్చినట్లు వెలుగులోకి వచ్చాయి






## మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత

*భువనగిరి రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :*

మత్తు పదార్థాలు, దుర్వ్యసనాలకు దూరంగా ఉండి ఆహ్లాదకరమైన జీవితం అలవర్చుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత సూచించారు. భువనగిరి పట్టణంలోని సంగన్నగూడెం న్యూహోప్ అసోసియేషన్ డీ ఆడక్షన్ కేంద్రంలో సోమవారం న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మత్తు జోలికి వెళ్ళకుండా స్వీయనియంత్రణ కల్గి ఉండాలని సూచించారు. ఉచిత న్యాయసేవలు పొందడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతి శనివారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన విషయాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మానసిక వైద్యులు డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ వ్యసనాల వల్ల కలిగే మానిసక సమస్యలను అధిగమించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కౌన్సిలింగ్ ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్రం డైరక్టర్ కోమలి, డాక్టర్ శశాంక్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

